ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

# ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం 4-1-2026 పేజీ :15




## హైదరాబాద్‌లోని ఆగా ఖాన్ అకాడమీకి ఎంపికైన ఈ ఎం ఆర్ ఎస్ ఉట్నూర్ విద్యార్థి

**ఉట్నూరు, జనవరి 3, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో 6వ తరగతి చదువుతున్న జాదవ్ అభి రామ్, ప్రతిష్టాత్మకమైన ఆగా ఖాన్ అకాడమీ, హైదరాబాద్ కు ఎంపిక కావడం ద్వారా సంస్థకు కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టాడు. కఠినమైన ఎంపిక ప్రక్రియ లో దశ 3, దశ 4లో విజయవంతంగా అర్హత సాధించిన తర్వాత ఆ విద్యార్థిని షార్ట్‌లిస్ట్ చేశారు. ఈ దశలకు సంబంధించిన పరీక్షలు 01.12.2025 మరియు 02.12.2025 తేదీల్లో హైదరాబాద్‌లోని ఆగా ఖాన్ అకాడమీలో నిర్వహించబడ్డాయి, ఆ తర్వాత ఇంటర్వ్యూ నిర్వహించబడ్డాయి. 6వ తరగతి అడ్మిషన్ కోసం ఇంటర్వ్యూలో అసాధారణం గా రాణించిన తర్వాత జాదవ్ అభిరామ్ ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా, ఐటిడిఏ ఉట్నూర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ యువరాజ్ మర్మత్, విద్యార్థిని కలిసి అభినందించారు. ఈ సమావేశంలో ఈఎంఆర్ ఎస్ ఉట్నూర్ ప్రిన్సిపాల్ అరవిందర్, ఆర్ సి ఓ అగస్టిన్, స్కూల్ కౌన్సెలర్ అనిల్ కుమార్ పా

# సింగరేణి విశ్రాంత ఉద్యోగులారా ...

- సీపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు వైద్యం కోసం డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ను సమర్పించాలి
- కార్డు లో ఉన్న బ్యాలెన్సు సమాచారం రాని వారు తమ మొబైల్ నుంబెర్ ను చెక్ చేసుకోవాలి

09




# ఆదివాసీలు విద్యకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- నాటు వైద్యాన్ని నమ్మకుండా, ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించాలి
- బజార్ హత్నూర్ మండలం డెడ్రా లో ఉచిత వైద్య శిబిరం
- గిరిజనులకు దుప్పట్ల పంపిణీ
- ప్రతి ఒక్కరూ గంజాయి నిర్మూలన పై జిల్లా పోలీసులకు సహకరించాలి
- అభివృద్ధి చెందాలంటే సంఘ విద్రోహశక్తులకు దూరంగా ఉండాలి



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడించిన బిఆర్ఎస్ నేతలు

# ముట్టడిలో తీవ్ర ఉద్రిక్తత

- మాజీ మంత్రి జోగు రామన్న, పలువురు నేతలు అరెస్ట్
- పోలీస్ స్టేషన్ తరలింపు
- పోలీస్ స్టేషన్ లో పడుకొని జోగు రామన్న నిరసన

ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 3, (ప్రజా జ్యోతి)

సీఎంకు చప్పట్లు, రైతులకు ఇక్కట్లు స్థానిక ఎమ్మెల్యే వ్యవహార శైలి మార్చుకోవాలంటూ మాజీ మంత్రి జోగు రామన్న హెచ్చరించారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు సత్వర పరిష్కారం

02



# ఆదివాసీలు విద్యకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలి



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 3, (ప్రజా జ్యోతి):** మారుమూల ఆదివాసి గిరిజన గ్రామ ప్రజలకు పోలీసులకు మ ధ్య సత్సంబంధాలు మెరుగు పరచాలని, వైద్య సదుపాయా లు మరింత చేరువ చేసే ఉద్దే శంతో, చలి కాలం దృష్ట్యా శని వారం బజార్ హత్నూర్ మండ లం డెడ్రా గ్రామం లో ఆదివాసీ లకు ఉచిత వైద్య శిబిరాన్ని జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో మాన్కాపూర్, గోసాయి, గిరిజై, ఇంద్రానగర్, బద్దు నా యక్ తండ, భూతాయి (కె) గ్రా మాల 200 మంది ప్రజలు పా ల్గొని విజయవంతం చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం, ఆది లాబాద్ నుండి ప్రముఖ ప్రై వేటు వైద్యుల సహాయంతో నిష్ణాతులైన డాక్టర్లచే నిర్వ హించారు. ఈ వైద్య శిబిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ మాట్లాడుతూ ఆదివాసీలు వి ద్యకు మొదటి ప్రాధాన్యత ఇ వ్వాలని,నాటు వైద్యాన్ని న మ్మకుండా ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులను సంప్రదించాలని సూచించారు. అభివృద్ధిని కో రుకునేవారు సంఘ విద్రోహ శ క్తులకు దూరంగా ఉండాలని, అలాంటి వారి సమాచారం వెం టనే సంబంధిత పోలీసు అధి కారులకు తెలియజేయాలని తెలిపారు. గంజాయి నిర్మూల నకై జిల్లా పోలీసులు చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ పా లు పంచుకోవాలని, గంజాయి పండించడం, రవాణా చేయ డం, సేవించడం, చట్టరీత్య నేర మని, గంజాయి అలవాటు ప డిన వారికి డి అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్సను అంద జేయ డం జరుగుతుందని తెలిపారు. గంజాయి పండించడం వల్ల ప్రభుత్వ పథకాలు రాకుండా ఉంటాయని తెలిపారు. అదే విధంగా ఆదివాసి యువత కోసం ప్రత్యేకంగా త్వరలోనే జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు పాల్గొని వరంగల్ హైదరాబాద్ లాంటి నగరాలలో ఉద్యోగాలకై వెళ్లవలసి ఉంటుందని, గ్రామా లను వదిలి ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలను సాధించి గ్రామా ల పేరును, కీర్తి ప్రతిష్టలను పెం చేలా కష్టపడి చదవాలని సూ చించారు. డెడ్రా గ్రామంలో చ దువుతున్నటువంటి విద్యార్థు లకు ఉచితంగా నోటు పుస్తకా లు, పెన్నులను అందజేశారు. అదేవిధంగా డెడ్రా మరియు కోలాంగూడ గ్రామాలలో ప్రజ లకు 500 దుప్పట్లను పంపిణీ చేసి ఆదివాసీలకు చలికాలం లో తోడ్పాటును అందించా రు. రెండు గ్రామాలలో ఏర్పా టుచేసిన ఉచిత దుప్పట్లు పం పిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పాల్గొన్నారు. మొదటగా ఆది వాసి సాంప్రదాయ డప్పు వా యిద్యాల నడుమ జిల్లా ఎస్పీ, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి లకు గ్రామ ప్రజలు ఘ నంగా స్వాగతం పలికారు. అ దేవిధంగా ఆదివాసీలు తమ సాంప్రదాయాన్ని కాపాడుకుం టూ ఆదివాసి ప్రజలు చదువు పై ప్రాధాన్యత కేటాయించాల ని, ప్రజలు ఎలాంటి వైద్య సేవ లకైనా ప్రభుత్వ,ప్రైవేటు ఆసు పత్రులను సంప్రదించాలి అ న్నారు. యువత ముఖ్యంగా మాదకద్రవ్యాల వ్యసనాల బా రిన పడకుండా, గంజాయి లాం టి వాటికి దూరంగా ఉండాల ని, చదువుపై దృష్టి సారించి త మ కుటుంబాల అభివృద్ధికి పా టుపడాలని ఆకాంక్షించారు. యువత మంచి విద్యతో ఉన్న త స్థాయి ఉద్యోగాలను సాధిం చి గ్రామాల,ప్రజల అధివృద్ధికి సహాయ పడాలని తెలిపారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడించిన బిఆర్ఎస్ నేతలు ముట్టడిలో తీవ్ర ఉద్రిక్తత



చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లపై ఉందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు.రైతులకు మద్దతుగా శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టి న ఎమ్మెల్యే, ఎంపీ ఇళ్లు ము ట్టడి కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తత లకు దారిచేసింది. మాజీ మం త్రి జోగురామన్న బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేశారు.మరో పక్క కార్యకర్తలు ఎంపీ నివాసాన్ని ముట్టడించా రు. ఈ ముట్టడి తీవ్ర ఉద్రిక్తత లకు దారితీసింది. పోలీసులకు కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకోగా పలువురు తీ వ్ర గాయాల పాలయ్యారు. మా జీ మంత్రి జోగు రామన్న అరె స్టు క్రమంలో రంగు మారిన సో యాలను ప్రభుత్వం కొనుగోలు చేయాలంటూ డిమాండ్ చేశా రు. జోగు రామన్న మాట్లాడు తూ రంగు మారిన సోయా కొ నుగోలు తో పాటు కిసాన్ కా పాస్ యాప్. తొలగించాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షా న బిఆర్ఎస్ పార్టీ శాంతి యు తంగా ధర్నా కార్యక్రమాని కొన సాగుతుంటే పోలీసులు అక్ర మంగా వాగ్వేదానికి దిగుతూ అక్రమ అరెస్టులకు పాల్పడడం తగదన్నారు. రైతు కుటుంబాల కు న్యాయం చేయాల్సిన బా ధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. స్థానిక ఎంపీ, ఎ మ్మెల్యే రైతులపై చిత్త శుద్ధి లే కుండా డ్రామాలు నిర్వహించ డం మానుకొని రైతాంగం సమ స్యల పరిష్కారం కై,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించక పోవ డం పై విఫల మవుతున్నార న్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆది లాబాద్ పర్యటనలో భూ ని ర్వాసితుల సమస్యలపైముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లలేదు కా నీ అదే సీఎంకు చప్పట్లు, చ ప్పట్లు కొట్టి విమర్శల పాలైన ఎమ్మెల్యే నువ్వు కాదా అని ప్ర శ్నించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, సాజితోద్దీన్, మెట్టు ప్రలాత్, లింగారెడ్డి, గంద్రత్ రమేష్, సేవ్వా జగదీష్ , యూనిస్ అక్బనీ,అఖిలేష్, దమ్మ పాల్ కొండ గణేష్,బట్టు సతీష్, తదితరులు పాల్గొన్నారు.





# ఆశ్రమ పాఠశాల సరుకులు అక్ర మంగా తరలింపు లో మేడిగూడ ఆశ్రమ పాఠశాల వార్డెన్ సస్పెన్షన్

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 3, (ప్రజా జ్యోతి):** విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించడం తో పాటు పి ల్లల పొట్ట కొట్టి సరుకులను అ క్రమం గా బయట మార్కెట్ కు తరలించిన కారణంగా ఆదిలా బాద్ జిల్లా ఇచ్చోడ మండలం మేడిగూడ ఆశ్రమ పాఠశాల వార్డెన్ సి. శాంతా బాయి ని స స్పెండ్ చేస్తూ ఐటీడిఏ డిప్యూ టీ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చే శారు. గత రెండు రోజుల క్రితం ఆ పాఠశాల హెడ్ మాస్టర్ ఆర్. స్వర్ణలతను సస్పెండ్ చేస్తూ ఐ టీడీఏ ఉట్నూర్ ప్రాజెక్ట్ ఆఫీ స ర్ (పీఓ) యువరాజ్ మార్మా ట్ ఆదేశాలు జారీ చేయగా తాజా గా మరొకరు వార్డెన్ ను సస్పెం డ్ చేశారు. పాఠశాలలో విద్యా ర్థులకు అందించాల్సిన భోజ నాన్ని నిర్దేశిత మెనూ ప్రకారం అందించ కపోవడం, భోజనం నాణ్యత లోపించడం, కొన్ని సందర్భాల్లో విద్యార్థులకు సరి పడా భోజనం ఇవ్వకపోవడం వంటి అంశాలపై ఉన్నతాధికా రులకు ఫిర్యాదులు అందాయి. దీనిపై నిర్వహించిన ప్రాథమిక విచారణలో ఆరోపణలు నిజ మని, ఇటీవల ఒక ఆటోలో ని త్యావసర సరుకులు తరలి స్తుండగా ఆటోను గ్రామస్తులు పట్టుకొని అధికారుల కు అప్ప గించేందుకు చేసే ప్రయత్నం లో ఆటోడ్రైవర్ పారి పోయాడు. ఈ ఘటనలు అధి కారుల వి చారణ లో తేలినట్లు అ ధికా రులు తెలిపారు. అదేవిధంగా, పాఠశాల హాజరు పట్టిక లో వా స్తవానికి కంటే ఎక్కువ మంది విద్యార్థుల హాజరును నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ ని ధుల దుర్వినియోగా నికి ప్ర య త్నించినట్లు కూడా గుర్తిం చారు. ఈ మొత్తం వ్యవహారా న్ని అత్యంత సీరి యస్‌గా తీ సుకున్న ప్రాజెక్ట్ అధికారి, డి ప్యూటీ డైరెక్టర్ లు హెడ్ మాస్ట ర్ ఆర్. స్వర్ణ లతను, వార్డెన్ శాంతా బాయిలను తక్షణమే సస్పెండ్ చేయాలని నిర్ణయిం చారు. గిరిజన సంక్షే మ ఆశ్రమ పాఠశాలల్లో ఎలాంటి నిర్లక్ష్యా నికి తావు లేదని, వి ద్యార్థుల కు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించడంప్రతి ఉద్యోగి బాధ్యత అని ఈ సంద ర్భంగా పీఓ స్పష్టం చేశారు.

# ఘణంగా జరుగుతున్న జంగు బాయి ఉత్సవాలు పాల్గొన్న మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్య క్షులు సోయం బాపూరావు

**ఆదిలాబాద్ బ్యూరో , జనవరి 3, (ప్రజా జ్యోతి):** కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి మండలం లోని కోట పరందోలి – బిడ్ వర్ లో కొలు వై ఉన్న ఆదివాసీల ఆరాధ్య దై వం అయిన జంగుబాయి దేవ స్థానాన్ని మాజీ ఎంపీ, రాజ్ గొండ్ సేవా సమితి రాష్ట్ర అధ్య క్షులు సోయం బాపూరావు ద ర్శించుకున్నారు. ముందుగా ఆ లయానికి చేరుకున్న వారికీ ఆ లయ కమిటీ సభ్యులు, స్వా ములు ఘన స్వాగతం పలికి, ఆదివాసీ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు.అనంతరం పూజలు చేసి కాలి నడకన జం గు బాయి గుహలో కొలువై ఉ న్న ద్విపం వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం శంకర్ లొద్ది లో కొలువై ఉన్న శివలింగానికి అభిషేకం చేసి అన్నదాన కార్యక్రమం లో పా ల్గొన్నారు. సోయం వెంట చుం చు రామకృష్ణ, సేద్మకి ఆనంద్ రావు, తనజీ, కనక తులసిరం తదితరులు ఉన్నారు.



# మంచిర్యాల జిల్లా కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్ కార్యాలయం లో టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం

**మంచిర్యాల, 3, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్ కార్యాలయం లో టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అలాగే టీఎన్జీవో జిల్లా అధ్యక్షులకు హెచ్ ఓ లకు డిపార్ట్మెంట్ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంచిర్యాల జిల్లా కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్ కార్యాలయం మంచిర్యాల జిల్లా కార్యాలయంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా మాజీ సంయుక్త కార్యదర్శి హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి విచ్చేయగా విశిష్ట అతిథులుగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు విచేయగా జిల్లా సహకార శాఖ కార్యాలయం లో మొత్తం 25 నాన్ గెజిటెడ్ ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వంను తీసుకున్నారు. టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి కి తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మోసిన్ అహ్మద్, కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి నూతన సంవత్సరం పురస్కరించుకొని సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలోని అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు కలిపి రెండు రోజుల లో మీ యూనిట్ లో ఉన్న అన్ని శాఖల ఉద్యోగులను కలుసుకొని సభ్యత్వం పూర్తిచేసి రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లా ఆదర్శంగా ఉండాలని కోరారు. జిల్లాలోని ఉద్యోగులకు సమస్యల విషయంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా సమస్యల పరిష్కారంలో ముందు ఉంటదన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుక

**మంచిర్యాల, 3, జనవరి, ( ప్రజా జ్యోతి):** మంచిర్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్. రామక పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. జి .అనూష, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాటల, ఉపన్యాస పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. విద్యార్థులకు ఉపాధ్యాయ వృత్తి ప్రాధాన్యతను, సావిత్రిబాయి పూలే చేసిన సేవలను గుర్తుచేస్తూ భవిష్యత్తులో విద్యార్థినులు ఉన్నత స్థానానికి ఎదగాలని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉపన్యాసించారు. ఈ కార్యక్రమాన్ని



ఎన్ఎస్ఎస్-x అండ్ ఎన్ఎస్ఎస్-xx ప్రోగ్రాం ఆఫీసర్స్ కే రజిత, జి ప్రభావతి, కల్చరల్ ఇన్చార్జ్ కే సరిత లు నిర్వహించారు.

# మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి జనవరి 03 ప్రజా జ్యోతి:** భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దామని కొమరం



భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సావిత్రిబాయి పూలే 195వ జయంతి పురస్కరించుకుని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా ఉపాధ్యాయుల దినోత్సవానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల ముగా లతో కలిసి హాజరై సావిత్రిబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలికా విద్యను ప్రోత్సహిస్తూ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే విశిష్ట సేవలు



అందించారని తెలిపారు. ఎన్నో కట్టుబాట్లు ఉండి ఎలాంటి సౌకర్యం లేని ఆ రోజులలో ఆత్మస్థైర్యంతో ముందుకు వచ్చి ఎన్నో పాఠశాలలు, గ్రంథాలయాలు నెలకొల్పి బాలికా విద్యను ప్రోత్సహించారని, సావిత్రిబాయి పూలే ఆశయాలు ఆదర్శనీయమని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి, బాలిక విద్యకు అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. జిల్లాలో పాఠశాలల అభివృద్ధికి కృషి చేసిన 10 మంది మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సంచాలకులు వైరగడే మారుతి, వెనుకబడిన తరగతుల యువజన సంఘం ప్రతినిధి ఆవిడపు ప్రణయ్ కుమార్, విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**మంచిర్యాల, 3, జనవరి,( ప్రజా జ్యోతి):** చదువుల తల్లి , క్రాంతి జ్యోతి మాత సావిత్రి బాయి పూలే 195 వ జయంతిని శనివారం మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 28 వ వార్డు లక్ష్మి నగర్ కాలనీలో తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు గొప్ప సంఘ సంస్కర్త రచయిత్రి స్ఫూర్తి ప్రదాత శ్రీమతి సావిత్రి బాయి పూలే 195 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికన్న ముందు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ , సమాజంలో జ్ఞానదీపాన్ని వెలిగించిన సావిత్రి బాయ్ పుల్ జయంతి రోజున జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. స్త్రీల హక్కుల సాధన కోసం విశేష కృషి చేసిన గొప్ప త్యాగశీలి ,క్రాంతి జ్యోతి మాత సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల జిల్లా సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు, బిసి సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు జి రాజిరెడ్డి, ఏ రాజేశం, గోపతి లక్ష్మణ్ , బాబు , ఎల్లయ్య , టి శ్రీనివాస రెడ్డి , ఎం సత్యనారాయణ , మహిళా సోదరి మణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రక్తదానం చేసిన బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు

**మంచిర్యాల, 3, జనవరి, (ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం దగ్గర ఉన్న జనని బ్లడ్ బ్యాంక్ లో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకొని శనివారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, వేముల అశోక్ లు మాట్లాడుతూ, సావిత్రిబాయి బీసీ సమాజం ఆమెను స్మరించుకుంటూ తన జీవితాన్ని సమాజానికి తెలియజేస్తూ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బీసీ సమాజానికి చెపుతూనే కేంద్ర ప్రభుత్వం ఆమెకు సరైన గుర్తింపుని ఇవ్వకపోవడం బాధాకరం అని అన్నారు. ఆమె జీవితాన్ని పాఠ్య అంశాల్లో చేర్చాలని, అలాగే ఆమె జయంతి వర్ధంతి ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ వేముల అశోక్ శాఖ పురి భీమ్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# బడుగుల విద్య కోసం పోరాడిన ధీశాలి సావిత్రిబాయి పూలేలి

## మంచిర్యాలలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి సభ

**మంచిర్యాల, 3, జనవరి ( ప్రజా జ్యోతి):** దేశంలో నెలకొన్న అసమానతల కారణంగానే భారతదేశం వెనకబడి పోయిందని గుర్తించిన సావిత్రిబాయి పూలే జ్యోతిబా పూలే దంపతులు కుల వ్యవస్థ నిర్మూలన కోసం జీవితాంతం పాటుపడ్డారని వక్తలు కొనియాడారు. బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంచిర్యాల పూలే భవన్ లో శనివారం సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సభ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వివిధ బహుజన సంఘాల నాయకులు మాట్లాడుతూ, కొందరు స్వార్థపరుల తప్పుడు ఆలోచనల కారణంగానే ఈ దేశంలో కుల వ్యవస్థ నెలకొందని, పూలే దంపతులు త్యాగనిరతితో కృషి చేసి కులవ్యవస్థ నిర్మూలనకు పాటుపడ్డారన్నారు. నిమ్నవర్గాలు స్త్రీల విద్య కోసం పాటుపడిన సావిత్రిబాయి పూలే ను అభివృద్ధి నిరోధక కుల దురహంకారులు అడుగడుగునా అవమానించారని వారు తెలిపారు. మహాత్మా పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ కారణంగానే సమాజంలో చైతన్యం వెల్లివిరిసిందని,నేటి కాలపు దేశ పౌరులందరూ పూలే దంపతుల వారసత్వాన్ని నిలుపుతూ



ప్రగతి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రకెక్కిన సావిత్రిబాయి పూలే జన్మదినాన్నే ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక నాయకులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ మేధావుల ఫోరం జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, బహుజన ఐక్యవేదిక నాయకులు కామిల్ల జయరావు, సింగరేణి ఐక్యవేదిక నాయకులు పెద్దపల్లి కోటిలింగం, సామాజిక ఉద్యమకారులు షబ్బీర్ పాషా, అన్నం రమేష్, తాడూరి పోచన్న, బుస్సా యాదగిరి, రవూఫ్, పాటి రాజు, గౌరయ్య వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు ముగింపులో భాగంగా బహిరంగ సభలను విజయవంతం చేయాలని కోరుతూ

**తాండూర్ జనవరి 03 (ప్రజాజ్యోతి):** తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవనం ఆవరణలో సిపిఐ ప్రచార జాతను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవరి శంకర్ జెండా ఊపి ప్రారంభించారు. అంతముందు అమరవీరుల స్తూపానికి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. శంకర్ మాట్లాడుతూ ఈనెల 3 నుంచి 9 వరకు మంచిర్యాల జిల్లావ్యాప్తంగా ప్రచారం జాత కొనసాగుతుందన్నారు. ఖమ్మంలో 18న 5 లక్షల మంది తో జరిగే బహిరంగ సభ ఉంటుందని ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలన్నారు. భారత గడ్డపై సిపిఐ 100 చరిత్ర అని భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని 1925 డిసెంబర్ 26న సిపిఐ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ పట్టణంలో ఆబిర్వహించిన తరువాతనే మొట్టమొదటిగా సిపిఐ డిమాండ్ చేసిందని. ఆ దిశగా పోరాడిన చరిత్ర సిపిఐది అని. భారతదేశ గడ్డపై 100 సంవత్సరాల ప్రాంతంలో అనేక పోరాటాలు. ఉద్యమాలు నిర్వహించి నటువంటి పార్టీ సిపిఐ అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం అంతరాలు లేని సమాజం, భూ సంస్కారణాలు అమలు కోసం. పీడిత తాడిత ప్రజలకు అండగా వెట్టిచాకిరి విముక్తికై. బానిసత్వానికి. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా. తెలంగాణ సాయుధ పోరాటం నడిపి రజాకారులను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని. దున్నేవానికి భూమి నినాదంతో దొరల గడీలను బద్దలు కొట్టి పేదవాడికి



భూములు పంచిన చరిత్ర సిపిఐదని అధికారం లేకున్నా పేద ప్రజల పక్షాన నిలబడి వారి కోసం, వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని జనవరి 18న ఖమ్మం వేదికగా జరిగే 40 దేశాల నుండి కమ్యూనిస్టు నాయకులు హాజరవుతున్నారని ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలి పోతుందని. సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఖమ్మం లో జరిగే బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ మిట్టపల్లి వెంకటస్వామి. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ. సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్, నాయకులు చిప్ప నరసయ్య, బయ్య మొగిలి, కామెర మల్లయ్య, నరాల ప్రహ్లాద్, భీమేష్, సాయికుమార్, చందు తదితరులు పాల్గొన్నారు.

# నందుప్పలో మిషన్ భగీరథ నీరు రోడ్డు పైకి ప్రవహించి ఇబ్బందులు

**ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ మండలం నందుప్ప గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా నింపిన నీరు రోడ్డు పైకి ప్రవహించడం వల్ల రోడ్డు నడవడం కష్టతరంగా మారింది. గ్రామవాసులు, గ్రామంలో సీసీ రోడ్లపై డ్రైనేజ్ సదుపాయం లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు అని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించకుండా, సైడ్ డ్రెన్స్‌లను క్లీన్ చేయకపోవడం వల్ల మిషన్ భగీరథ నీరు వృథాగా పోతోంది., గ్రామస్థులు తక్షణమే సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామస్థులు రోడ్డు నడవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇది పరిష్కారం కావాలని తక్షణమే అధికారులు స్పందించాలని ఆకాంక్షించారు.





## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 3 ప్రజా జ్యోతి:** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆసిఫాబాద్ పట్టణం బాపునగర్ కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయక కార్యదర్శి నంది పద్మ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నంది పద్మ మాట్లాడుతూడ సావిత్రిబాయి పూలే దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్ర సృష్టించారని తెలిపారు. ఆడపిల్లల విద్య కోసం నిరంతరం కృషి చేసిన మహిళా చైతన్యమూర్తిగా, సమాజంలోని అనేక రుగ్మతలను రూపుమాపడానికి విశేషంగా పోరాడిన సామాజిక ఉద్యమకారిణిగా ఆమె సేవలు చిరస్మరణీయమని అన్నారు. స్త్రీ విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటాలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాపునగర్ కాలనీవాసులు, ఐద్వా సంఘం నాయకులు సావిత్రి, కమల, పొచ్చుబాయి, లక్ష్మి, కల్లుబాయి, సంగీత తదితరులు పాల్గొన్నారు

# సమానత్వ సమాజానికి స్ఫూర్తి సావిత్రిబాయి పూలే



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 3 ప్రజా జ్యోతి:** సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఆసిఫాబాద్ కేంద్రంలోని తెలంగాణ భవన్ (బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం)లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు మర్సకోల సరస్వతి, మాజీ సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్ పాల్గొని సావిత్రిబాయి పూలేకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడ దేశంలో మహిళా విద్యకు బాటలు వేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. స్త్రీ విద్య, సామాజిక సమానత్వం కోసం ఆమె చేసిన పోరాటాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్స పోచయ్య, ఉప సర్పంచ్ మామిడి లక్ష్మి, నాయకులు నిస్సార్, చిలువేరు వెంకన్న, సిహెచ్ రవి, గంధం శ్రీను, పొన్నాల నారాయణ, జావేద్, ఇస్లాం భాయ్, సాజిద్, సిడం శంకర్, ఎత శ్యామ్, ఉమ, సుప్రజ, సంగీత తదితరులు పాల్గొన్నారు. సావిత్రిబాయి పూలే సమాజానికి చేసిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు.

## ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

జైపూర్: జనవరి 3 (ప్రజా జ్యోతి)జైపూర్ మండలం బెజ్జాల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భారతీయ సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వేముల స్రవంతి హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహిళల విద్యాభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు.అనంతరం పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోతలతో అతివల ఆరోగ్యానికి ముప్పు!

**మంచిర్యాలరూరల్ జనవరి03(ప్రజాజ్యోతి) :** మాతృత్వానికి భద్రత కల్పించాల్సిన మంచిర్యాల పట్టణంలోని మాతశిశు ఆరోగ్య కేంద్రంలో 2025 సంవత్సరానికి సంబంధించిన డెలివరీల గణాంకాలు చర్చనీయాంశంగా మారాయి.ఏడాది పొడవునా కేంద్రంలో 3424 డెలివరీలు నమోదు కాగా,వాటిలో2050 డెలివరీలు కోతల ద్వారా జరగడం ఆందోళనకు గురిచేస్తోంది.ఆరోగ్య కేంద్రంలో జరిగిన డెలివరీలలో దాదాపు 60 శాతం సిజేరియన్ డెలివరీలే ఉండటం,నార్మల్ డెలివరీల కంటే కోతలే అధికంగా జరుగుతున్న పరిస్థితిని స్పష్టంగా తెలిసిపోతుంది.కేవలం 1374 మాత్రమే నార్మల్ డెలివరీలు జరగడం, తల్లిశిశు ఆరోగ్య సేవల దిశపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.వైద్య ఆరోగ్యశాఖ మార్గదర్శకాలను పరిశీలిస్తే,కోతల ద్వారా డెలివరీలు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే పరిమితంగా ఉండాలి. ప్రస్తుత గణాంకాలు చూస్తే, వైద్య అవసరాలకేనా,లేక వ్యవస్థాగత కారణాల వల్లా, అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, నార్మల్ డెలివరీలు తల్లికి త్వరిత కోలుకోవడం, శిశువుకు సహజ రోగ నిరోధక శక్తి పెరగడం వంటి లాభాలు కలిగిస్తాయి. అయినప్పటికీ, కోతల డెలివరీలపై ఆధారపడటం పెరుగుతుండటం దీర్ఘకాలంలో తల్లి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈపరిస్థితిపై లోతైన సమీక్ష,వైద్య ఆడిట్,నార్మల్ డెలివరీలను ప్రోత్సహించే విధానాల అమలు అత్యవసరమని పలువురు వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.రానున్న రోజుల్లో



పరిస్థితి మరింత దిగ జారీ గర్భిణీల ఆరోగ్యం పై తీవ్రమైన ప్రభావం చూపుతాయని అభిప్రాయం వ్యక్తపరుస్తున్నారు. గణాంకాల వెనుక దాగిన ఈ వాస్తవం రేపటి మాతృశిశు ఆరోగ్యానికి సవాలుగా మారే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.మాతశిశు ఆరోగ్య కేంద్రంలో అధిక శాతంగా సీజేరియన్ లు జరిగింది వాస్తవమే.వైద్యులు నార్మల్ డెలివరీల కోసం ప్రయత్నం చేస్తున్న గర్భిణీ లు వారి కుటుంబికులు సీజేరియన్లకు మొగ్గు చూపుతున్నారు. ఎస్.అనిత, జిల్లా ఇంచార్జి వైద్య ఆరోగ్య శాఖ అధికారి

# సావిత్రిబాయి పూలే ఆదర్శంతో విద్యాభివృద్ధి- తొలి జీతం పాఠశాలకే కేటాయింపు- సర్పంచ్ కామెర మనోహర్

**జైపూర్: జనవరి 3 (ప్రజా జ్యోతి):** సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే దంపతుల జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని మిట్టపల్లి గ్రామ సర్పంచ్ కామెర మనోహర్ అన్నారు.తన తొలి నెల జీతాన్ని విద్యార్థుల పాఠశాల అవసరాల కోసం కేటాయిస్తానని ఆయన ప్రకటించారు.జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామంలోని ఎంపీ యూపీఎస్ పాఠశాలలో 195వ సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా శుక్రవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ మేరకు సర్పంచ్ కామెర మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొని. మహిళ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు పాఠశాల ఉపాధ్యాయులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మీడియాతో మాట్లాడుతూ విద్యే నిరుపేదరిక నిర్మూలనకు మార్గమని పేర్కొన్నారు. విద్యార్థులు ఇప్పటి



నుంచే కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి, భవిష్యత్తులో ఉన్నత విద్యలు అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు పిల్లలను చదువులో ప్రోత్సహించాలని, విద్య ద్వారా కుటుంబానికి, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు వస్తుందన్నారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేర్పును పెంచేందుకు పాలకవర్గ సభ్యులందరూ బాధ్యతగా పనిచేస్తామని తెలిపారు. ఉపాధ్యాయులకు అన్ని విధాల సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.

# మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

**జన్నారం,జనవరి3(ప్రజాజ్యోతి):** జన్నారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించిన హోంగార్డ్ రాములు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే.శనివారం రోజున ఎస్.ఐ గొల్లపెల్లి అనూష మరియు సిబ్బంది కలిసి రూపాయలు 30 వేలు మృతుడు హోంగార్డు రాములు కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఎస్.ఐ అనూష మాట్లాడుతూ మృతి చెందిన రాములు విధి నిర్వహణలో అందరితో కలివిడిగా ఉండేవాడిని,ఆయన మృతి కుటుంబానికి తీరని లోటు అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు





# మానవసేవే మాధవసేవ: రోగుల పట్ల మానవత దృక్పథంతో స్పందిస్తున్నాం ఎన్‌హెచ్ఆర్సీ జిల్లా ఛైర్మన్ రాథోడ్ రమేష్

**కేరమేరి జనవరి 3 ప్రజా జ్యోతి:** మానవ సేవే మాధవ సేవ, జనుల సేవే జనార్ధన సేవ అని ఎన్‌హెచ్ఆర్సీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ అన్నారు. సాటి వారికి సేవ చేయలేని వారు భగవంతునికి బంగారు పూలతో చేసిన సేవ కూడా వ్యర్థమేనని ఆయన పేర్కొన్నారు. రోగుల పట్ల మానవతా దృక్పథంతో స్పందిస్తూ మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు ఎన్‌హెచ్ఆర్సీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.కేరమేరి మండలం ముకదంగూడా గ్రామపంచాయతీ మహారాజుగూడకు చెందిన జాదవ్ సుభాష్ కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న రాథోడ్ రమేష్ స్వయంగా రిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు వెళ్లి రోగికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం రిమ్స్ డైరెక్టర్‌తో మాట్లాడి మెరుగైన వైద్య చికిత్స కోసం ఆసుపత్రిలో భర్తీ చేయించారు.అలాగే నారాయణగూడకు చెందిన ఇద్దరు రోగులు దవడ క్యాన్సర్, పిత్తాశయ రాళ్ల వ్యాధులతో బాధపడుతుండగా, వారి కుటుంబ సభ్యులు ఎన్‌హెచ్ఆర్సీ జిల్లా చైర్మన్‌ను ఆశ్రయించారు.¯గి స్పందించిన రాథోడ్ రమేష్ దగ్గరుండి అవసరమైన అన్ని వైద్య పరీక్షలు చేయించారు. దవడ క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగికి హైదరాబాద్ ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి వారం రోజుల్లో ఉచితంగా శస్త్రచికిత్స జరిగేలా చర్యలు తీసుకున్నారు.రోగులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా మానవ సేవను ముందుండి కొనసాగిస్తున్న రాథోడ్ రమేష్ సేవలను రోగుల కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ప్రశంసించారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం: డా. రూప్నర్

**¯ఆసిఫాబాద్ టౌన్, జనవరి ప్రజాజ్యోతి:** సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అఖిలభారత మాలి మహా సంఘ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డా. రూప్నర్ రమేష్ పాల్గొని మాట్లాడారు. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే మహిళల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని అన్నారు. ఆమె జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం హర్షణీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం, మాలి మహా సంఘం నాయకులు పాల్గొన్నారు.



# రామ్‌నగర్ కాలనీలో ఆర్థికడిజిటల్ అక్షరాస్యత కార్యక్రమం

**నస్పూర్, జనవరి 3 ప్రజా జ్యోతి:** తెలంగాణ గ్రామీణ బ్యాంకు సీతారాంపల్లి శాఖ ఆధ్వర్యంలో ప్రజా జ్యోతిరామ్‌నగర్ కాలనీ, నస్పూర్‌లో ఆర్థిక మరియు డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమం (క్షీణజ) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖ నిర్వహణ అధికారి నరసింహ స్వామి మాట్లాడుతూ, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీలు, డిజిటల్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. 10 నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలకు బ్యాంకు ఖాతాలు తెరిచే సదుపాయం తమ శాఖ ద్వారా కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి తప్పనిసరిగా బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని సూచించారు. 18 నుంచి 70 సంవత్సరాల మధ్య వయసు గలవారు సంవత్సరానికి కేవలం రూ. 20 చెల్లించడం ద్వారా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనకు అర్హులవుతారని, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 2 లక్షల బీమా అందుతుందని తెలిపారు. అలాగే 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసు గలవారు సంవత్సరానికి రూ. 436 చెల్లించడం ద్వారా ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజనలో చేరి, అనుకోని మరణం సంభవిస్తే రూ. 2 లక్షల బీమా ప్రయోజనం పొందవచ్చని వివరించారు. 18 నుంచి 40 సంవత్సరాల లోపు వయసు గలవారు అటల్ పెన్షన్ యోజనలో చేరి, నెలవారీగా లేదా సంవత్సరానికోసారి 60 ఏళ్ల నిండే వరకు చెల్లింపులు చేయడం ద్వారా 60 ఏళ్ల తరువాత నెలకు రూ. 1000 నుంచి రూ. 5000 వరకు పెన్షన్ పొందవచ్చని తెలిపారు. పెన్షన్ పొందే వ్యక్తి మరణిస్తే జీవిత భాగస్వామికి కూడా అదే పెన్షన్ అందుతుందని, భార్యాభర్తలు ఇద్దరూ మరణిస్తే పిల్లలకు రూ. 1.75 లక్షల నుంచి రూ. 8.75 లక్షల వరకు కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుందని పేర్కొన్నారు. ఎస్బీఐ జనరల్




ఇన్సూరెన్స్ ద్వారా సంవత్సరానికి రూ. 2000 చెల్లిస్తే రూ. 40 లక్షల వరకు ప్రమాద బీమా సదుపాయం ఉంటుందని, అలాగే ఆదాయాన్ని బట్టి రూ. 50,000 నుంచి ప్రారంభమయ్యే జీవిత బీమా పథకాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఏటీఎం ద్వారా లావాదేవీలు నిర్వహించిన సందర్భంలో ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 2 లక్షల వరకు బీమా సౌకర్యం ఉంటుందని చెప్పారు. డిజిటల్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, ఎవరికీ పాస్‌వర్డ్‌లు లేదా ఓటీపీలను ఇవ్వకూడదని, తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్‌కు స్పందించవద్దని, అనుమానాస్పద ఫైళ్లను ఓపెన్ చేయవద్దని సూచించారు. ఈ సందర్భంగా రమేష్ కల్చరల్ అసోసియేషన్ కళాజాత బృందం శివ, వెంకటరమణల ఆధ్వర్యంలో మ్యాజిక్ షోలు, పాటలు, కళా ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, సుధ, పరిమళ, సునీత, అంజయ్య, సత్తన్న తదితరులు, బ్యాంకు ఖాతాదారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాలికల విద్య, మహిళా సాధికారతకు సావిత్రిబాయి పూలే కృషి స్ఫూర్తిదాయకం ఆత్రం సుగుణక్క

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 3 ప్రజా జ్యోతి:** వాంకిడి మండలం కనర్గామ్ గ్రామంలో శనివారం మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ప్రత్యేక అతిథిగా హాజరై జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సుగుణక్క మాట్లాడుతూ, పూలే దంపతులు సామాజిక సమానత్వం, విద్యా విప్లవం కోసం చేసిన సేవలు దేశానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికల విద్య, మహిళా సాధికారత కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. పూలే దంపతుల జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ, సర్పంచ్ కొట్నాక్



బీంరావ్, ఉప సర్పంచ్ జీవన్, నాయకులు మెంగాజీ, గౌరయ్య, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల్ల మంగ, మాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సిండే వాసు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత ఎండి ఈసా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపి....

**నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డుసభ్యులను సన్మానించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ..**

**తాండూర్ జనవరి 3 (ప్రజాజ్యోతి):** తాండూర్ మండలంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రజా దృష్టి సమస్యలను పరిష్కరించాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సూచించారు. తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి ఈసా తల్లి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ శనివారం రాత్రి తాండూర్ లోని ఎండి ఇసా, అతని సోదరుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతపం వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను ఎంపీ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఇసా ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ స్పందించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని నేతలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి తాండూర్ ర్పంచులు ముడిమడుగుల సురేష్, సార్ల తిరుపతి, చందనాల రవి కుమార్, నాయకులు మాసాడి తిరుపతి, సుందిళ్ల భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.





## రాబోవు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలి

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్**

**మంచిర్యాల, 3, జనవరి (ప్రజా జ్యోతి):** అనంతరం విజిత్ కుమార్ గారు మాట్లాడుతూ రాబోవు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ కోరారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 20,21 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశంను శనివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిర్వహించారు. మంచిర్యాల కేంద్రంలోని,ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 20,21 డివిజన్ బిఆర్ఎస్ చేసి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది . ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను దిశా నిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయ్యిందని, ప్రభుత్వ వైఫల్యం ప్రజల్లోకి తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య, బిఆర్ఎస్ నాయకులు గోగుల రవీందర్ రెడ్డి, తిరుపతి, శంకర్, ఓడ్నాల రవీందర్, డివిజన్ నాయకులు ,కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు ఈ నెల నుండి పెరిగిన మారేడు కరువు భత్యం

**మంచిర్యాల, 3, జనవరి,( ప్రజా జ్యోతి):** సింగరేణి కార్మికులకు ఈ నెల నుంచి పెరిగిన మారేడు కరువు భత్యం ( విడిఏ)ను ఇవ్వకపోవడం అమానుషమని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు శనివారం విమర్శించారు. శ్రీరాంపూర్ ఏరియాలోని సంఘం కార్యాలయం లో వారు మాట్లాడారు. ఈ పెరిగిన వీడిఏ సర్కులర్‌ను కోల్ ఇండియా యాజమాన్యం డిసెంబర్ 8న విడుదల చేసిందని, ప్రతిసారి సింగరేణి యాజమాన్యం కోల్ ఇండియా యాజమాన్యం సర్క్యులర్ కు అనుగుణంగా సమయానికి సింగరేణిలో సర్క్యులర్ విడుదల చేస్తూ ఆలస్యం కాకుండా చేసేదన్నారు. కానీ ఈసారి సింగరేణి యాజమాన్యం ఈ విడిఏ సర్క్యులర్ ను విడుదల చేయకపోవడం వలన సకాలంలో విడిఏ పెరుగుదల 2.4 ను ( 21.2 నుంచి 23.6) డిసెంబర్ నెల జీతంలో పేమెంటు కాలేదన్నారు. దీనివలన ఈనెల జీతంలో పెరిగిన విడిఏ పేమెంట్ కాకుండా ఆర్థికంగా నష్టపోవటమే కాక ఈనెల దిగిపోయిన కార్మికులకు పెన్షన్, గ్రాడ్యుటీ లెక్కింపులో నష్టం జరుగుతుందన్నారు. అంతే కాకుండా సర్వీస్ లో ఉన్నటువంటి ఉద్యోగులకు ఈనెల సగటు కార్మికునికి 500 నుంచి 1500 వరకు నష్టం జరిగిందన్నారు. సింగరేణిలో సగటు కార్మికుడు చిన్న తప్పు చేసి 8 గంటల లోపు చర్యలు తీసుకుని యాజమాన్యం ఇంత పెద్ద మొత్తంలో నష్టం చేసిన అధికార బృందాన్ని గుర్తించకపోవడం బాధాకరమని తెలిపారు బాధ్యులు ఎవరో సింగరేణి యాజమాన్యం గుర్తించి బాధ్యులైన అధికారుల మీద వెంటనే చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా వెంటనే వి.డి.ఎ. సర్క్యులర్ విడుదల చేసి కార్మికులకు ఆర్థిక నష్టం జరగకుండా చూడాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్, బ్రాంచ్ కార్యదర్శి మహిపాల్ రెడ్డి, సాధుల భాస్కర్, గొర్ల సంతోష్, వెంగళ కుమారస్వామి, బుసరమేష్‌లు పాల్గొన్నారు.



# దేశంలోనే తొలి మహిళా పాఠశాల ఏర్పాటుచేసిన మహనీయురాలు సావిత్రీ బాయి పూల

- సావిత్రీ బాయి పూలే కృషివల్లే ఎందరో మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు
- శ్రీరాంపూర్ ఎస్ఓటూ జీఎం , బీసీ లైజన్ ఆఫీసర్ ఎన్. సత్యనారాయణ



**మంచిర్యాల, 3, జనవరి ( ప్రజా జ్యోతి):** దేశంలోనే తొలి మహిళా పాఠశాల ఏర్పాటుచేసిన మహనీయురాలు సావిత్రీ బాయి పూలే అని ఎస్ఓటూ జీఎం, బీసీ లైజన్ ఆఫీసర్ ఎన్. సత్యనారాయణ కొనియాడారు. దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలను మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళా అభ్యుదయవాది స్త్రీ విద్య ప్రాధాన్యత చాటిన సావిత్రీ బాయి పూలే జయంతి కార్యక్రమం శనివారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో నిర్వహించారు . శ్రీరాంపూర్ ఏరియా బీసీ లైజన్ ఆఫీసర్ , ఎస్ఓటూ జీఎం ఎన్ . సత్యనారాయణ ముఖ్య అతిధిగా ఇందులో పాల్గొన్నారు. సావిత్రీ బాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహిళలకు విద్యాఅవకాశాల కల్పనలో సావిత్రీ బాయి పూలే కృషిని పలువురు కొనియాడారు. ఆవిడ కృషివల్లే ఎందరో మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలు ఒకరికి ఒకరు సహకరించుకొని మరింత ముందుకు సాగాలన్నారు . తొమ్మిది ఏళ్లకే పెళ్లి అయినప్పటికీ భర్త మహాత్మా జ్యోతీ భా పూలే సహకారంతో విద్యను అభ్యసించినట్లు తెలిపారు . ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు ఎస్ఓటూ జీఎం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పాలిటెక్నిక్ విద్యార్థులు సావిత్రీబాయిపూలే పై ప్రత్యేక గీతం ఆలపించారు. సావిత్రీ బాయి పూలే వేషదారణలో చిన్నారి శ్రీహిత ఇచ్చిన సందేశం అందరినీ ఆకట్టకుంది. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, ఏజీఎం ఫైనాన్స్ సుమలతగారు, డీజీఎం(సివిల్) ఆనంద్ కుమార్ గారు, సేవా ఉపాధ్యక్షురాలు అరుణ గారు, అధికారుల సంఘం శ్రీరాంపూర్ బ్రాంచి అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్టేట్స్ మేనేజర్ కే . వరలక్ష్మి , ఎస్టీ లైజన్ ఆఫీసర్ గుండే రావు, బీసీ సంఘం ఉపాధ్యక్షుడు . శ్రీనివాస్, ఉద్యోగులు, అధికారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శభరిమలకు పయనమైన శ్రీరాంపూర్ అయ్యప్ప స్వాములు

**శ్రీరాంపూర్ లో శోభాయాత్ర**



**మంచిర్యాల, 3, జనవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ కాలనీ అయ్యప్ప స్వాములు శనివారం శభరిమలకు బయలుదేరి వెళ్లారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ శ్రీరాంపూర్ కాలనీ శాఖ అధ్యక్షుడు బొడ్డు లచ్చన్న, ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రాజేశం, వర్కింగ్ ప్రెసిడెంట్లు వంగ శివకుమార్, వీరబద్రస్వామి, ఉపాధ్యక్షుడు, ఆర్ మధు, పడాల లింగయ్య, కోశాధికారి చింతపువ్వు సదానందంల ఆద్వర్యంలో శనివారం శ్రీరాంపూర్ కాలనీ ఆంజనేయాలయం, అయ్యప్ప స్వామి సన్నిదానంలో ప్రత్యేక పూజలు చేశారు. సంగనబట్ల నరహరి శర్మ, సీతారాం గురుస్వాములచే అయ్యప్ప స్వాములు ఇరుముడి దాల్చారు. ఆలయం నుంచి శ్రీరాంపూర్ కాలనీ బస్టాండ్ వరకు అయ్యప్ప స్వాములు ఇరుమడి దాల్చి మంగళ వ్యాద్యాలతో శోభాయాత్రతో శభరిమలకు పయనమయ్యారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ 41 రోజులు కఠిన నియమాలతో దీక్షభూని ఆయ్యప్ప స్వామి ధర్శనం కోసం కేరళ పత్తినంతిట్ట జిల్లా పంబా శభరిమలకు వెలుతున్నామని అధ్యక్షుడు బొడ్డు లచ్చన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీఏపీ శ్రీరాంపూర్ కార్యదర్శి దాసరి నవీన్, జమాల్పూర్ శ్రావణ్, సహాయ కార్యదర్శి దాసరి కాళ్యాణ్ బన్నీ, పడాల లింగయ్య, ప్రాసాద్, సబ్యులు జక్కెన రమేష్, తరాల శివ, సాదినేని సతీష్, కొండాల్రెడ్డి, సీహెచ్ వేణు, మల్లెత్తుల శ్రీనివాస్, లక్కాకుల రాజు, సందనవేణి సతీష్, తాటిపాముల సత్యనారాయణ, మాటూరి వంశీ, మెడవేణ చందర్, గాదాసు కళ్యాణ్, రామలింగం, ఎస్ సరేందర్, సీహెచ్ సాయి, మళ్యాల రవిందర్, సంతోష్, భరత్రెడ్డి, ఆడేటి అశోక్, ముల్కల్ల రవికృష్ణ, అప్పయ్య, చారి, కుమారస్వామి లు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి యువత ఉపాధి పై కలెక్టర్‌కు వినతి

గ్రామ అభివృద్ధి తో పాటు యువతకు ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ తో సహా అదనపు కలెక్టర్ ని శనివారం సర్పంచ్ కోరారు.జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సర్పంచ్ రామగిరి రామన్న తో పాటు తన నాయకులు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ చంద్రయ్య ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెగడపల్లి సమీపంలో ఉన్న పవర్ ప్లాంట్‌లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే అంశంపై ప్రత్యేకంగా చర్చించారు. గ్రామానికి సమీపంలో ఉన్న పవర్ ప్లాంట్ వల్ల స్థానిక యువతకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ రామన్న కలెక్టర్‌ను కోరారు.అదేవిధంగా గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యాలు తదితర అభివృద్ధి పనులపై కూడా వివరించారు.గ్రామం వేగంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సర్పంచ్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి గ్రామ అభివృద్ధికి సంబంధించి సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనపై సంబంధిత అధికారులతో చర్చించి ముందడుగు వేస్తామని హామీ ఇచ్చారు.గ్రామ సమస్యలను దశలవారీగా పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.ఈ మర్యాదపూర్వక భేటీలో పెగడపల్లి గ్రామ పెద్దలు మద్దుల మనోహర్ రెడ్డి, పాలమాకుల సాగర్ రెడ్డి, గాలి అరుణ్ పాల్గొన్నారు.



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**కెరమేరి, జనవరి 03: ప్రజా జ్యోతి:** కెరమేరి మండలం సూర్దాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పిల్లలు, గ్రామస్తులు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామ పటేల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కార్యదర్శి, ఉపాధ్యాయులు ముఖ్య అతిథులుగా హాజరై సావిత్రిబాయి పూలే నేటి మహిళలకు, విద్యార్థినులకు ఆదర్శమని తెలిపారు.సావిత్రిబాయి పూలే 1831లో మహారాష్ట్ర సాతార జిల్లాలో జన్మించి, 1848లో క్రింది కులాల బాలికల కోసం పూణేలో మొట్టమొదటి పాఠశాల ప్రారంభించారు. అస్పృశ్యుల కోసం విద్య బోధన, సేవా కేంద్రాల ఏర్పాటు, సత్యశోధక్ సమాజ కార్యాలు మరియు మహిళల విద్యాభివృద్ధి కోసం చేసిన కృషితో ఆమె చిరస్మరణీయురాలైనారు.కార్యక్రమంలో గ్రామ మాలి సంఘం,అధ్యక్షుడు,మహిళలు గ్రామ సర్పంచ్, కుర్సెంగా రాదబాయ్ కార్యదర్శి తరుణ్ గౌడ్ ఉపాధ్యాయులు, మరియు గ్రామస్తులు ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు

## ఆర్ కే –7 రక్షణ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ రాజు నాయక్**



**మంచిర్యాల, 3, జనవరి ( ప్రజా జ్యోతి):** శ్రీరాంపూర్ ఏరియా ఆర్ కే –7 రక్షణ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ రాజు నాయక్ కోరారు . బాధవత్ రమేష్ అన యాక్టింగ్ కోల్ కట్టర్ టెంపుల్ కమిటీలో సభ్యుడై ప్రసాదం చేసి కార్మికులందరికీ ఇవ్వబోతుంటే వేస్ట్ ఫెలో రా ..ఎమ్మున్నరా ఇక్కడికి వెల్లి పీకు అని ఓ గిరిజన కార్మికుని తిట్టి... అవమానపరిచడం చాలా దారుణమైన చర్య ఈ విషయమై కార్మికుడు చాలా బాధపడి ఎవరికీ చెప్పుకోలేక అవమానపడి అసోసియేషన్ ని సంప్రదించినట్లు తెలిపారు .గిరిజన కార్మికుని అవమానపరిచేలా తిట్టి కించపరచడం హేమమైన చర్య అని, “ఒకే లక్ష్యం- ఓకే గమ్యం- ఒకే కుటుంబం” అనే సింగరేణి స్ఫూర్తి కి విఘాతం కలిగించి సింగరేణి లక్ష్యాన్ని కించపరిచి గిరిజన కార్మికుని కించపరిచే విధంగా మాట్లాడిన ఆర్ కే –7 సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ రావు పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సింగరేణి గిరిజన సంక్షేమ సంఘంగా డిమాండ్ చేస్తుమన్నారు. ఇలాంటి చర్యకు భవిష్యత్తులో ఎలాంటి అధికారి కూడా పాల్గొనకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం కోరుతున్నట్లు తెలిపారు.ఈ మేరకు సింగరేణి ఉన్నత అధికారికి వినతి పత్రం ఇచ్చారు.

# రోడ్డు భద్రత మన అందరి బాధ్యత

**ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ఆసిఫాబాద్ టౌన్ జనవరి 3 ప్రజా జ్యోతి:** రోడ్డు భద్రత మన అందరి బాధ్యతఅని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో వద్ద చేపట్టిన బైక్ ర్యాలీని జిల్లా ఎస్పీ నితిక పంత్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారుఅనంతరం కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. రోడ్డు భద్రత అనేది నిరంతర ప్రక్రియ అని.. ప్రమాదాల నివారణకు ప్రజల సహకారం అవసరమన్నారు. యువత వాహనాలను అత్యధిక వేగంతో రోడ్లపై నడపకూడదని సూచించారు. 18 సంవత్సరాల లోపు వారు వాహనాలు నడపకూడదన్నారు.వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదాలకు గురై.. కుటుంబాలు రోడ్డున పడాల్సి వస్తుందని గుర్తు చేశారు. వాహనాల వేగంపై నియంత్రణ ఉండాలని, నడిపేటప్పుడు కుటుంబ సభ్యులను గుర్తు తెచ్చుకోవడం ఆలోచించాలన్నారు.

## సరైన లైటింగ్ లేకపోవడం, విషపురుగుల సంచారం వలన ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడుతున్నాయి

**ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు**



**మంచిర్యాల, 3, జనవరి ( ప్రజా జ్యోతి):** సరైన లైటింగ్ లేకపోవడం, విషపురుగుల సంచారం వలన ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని నైట్ షిఫ్టుల్లో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియా లోని ఐ కె -1ఎ మైన్ , ఇందారం ఓపెన్ కాస్ట్ కార్మికుల సమస్యలపై ఐఎన్టీయూసీ శనివారం బాయిబాట కార్యక్రమాన్ని , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ బి.జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కార్మికుల సమస్యలపై ఉనోన్ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు , కేంద్ర ఉపాధ్యక్షులు గరిగ స్వామి లు ఈ రెండు గనుల్లోని కార్మికులను రెండవ షిఫ్ట్ సమయంలో నేరుగా కలుసుకొని వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు దీర్ఘకాలంగా టాయిలెట్ రూములు కార్మికులకు దూరంగా ఉండటం వలన రెండవ మరియు నైట్ షిఫ్టుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ సమస్యలపై పలుమార్లు గని అధికారులకు విన్నవించి నప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని కార్మికులు తెలిపారు. వెంటనే కార్మికులకు అందుబాటులో టాయిలెట్లను ఏర్పాటు చేయాలని యూనియన్ డిమాండ్ చేసింది. కార్మికులు వ్యక్తం చేసిన ప్రధాన సమస్యల ప్రకారం కోల్ ఇండియా యాజమాన్యం 18 డిసెంబర్ 2025న జారీ చేసిన సర్కులర్ ప్రకారం వి డి ఏ శాతం ను 21.2 నుంచి 23.6 కి పెంచినప్పటికీ, ఈ నెల కార్మికుల బేసిక్ వేతనాల్లో అమలు చేయకపోవడాన్ని బి.జనక్ ప్రసాద్ తీవ్రంగా ఖండించింది. అదేవిధంగా ఈ నెలలో రిటైర్ అయిన కార్మికులకు కూడా ఈ విడిఏ పెరుగుదల చెల్లించకపోవడం వలన వారి పెన్షన్‌లో ఆర్థిక నష్టం కలుగుతుందని పేర్కొంటూ, పెరిగిన 2.4 వి డి ఏ ను కలిపి పెన్షన్ చెల్లింపులు చేయాలని ప్రత్యేక ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఇతర ఏరియాల్లో నివసించే కార్మికులకు జనవరి నుండి డిసెంబర్ వరకు స్పెషల్ ఐడి ఇవ్వడం అనే విధానాన్ని రద్దు చేసి, షాప్ (కంప్యూటర్) లోని ఎంప్లాయీ కోడ్ ద్వారా కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు.ప్రతి ఏటా డిసెంబరులో వివిధ కేటగిరీల్లో యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు ప్రతి సంవత్సరం నూతన సంవత్సరం సందర్భంగా జనవరిలో అందించే క్యాలెండర్ మరియు డైరీలను వెంటనే పంపిణీ చేయాలని కోరారు. కోల్ కట్టర్లకు అవసరమైన డ్రిల్ రాడ్స్, డ్రిల్ బిట్స్ నాణ్యమైనవి సరఫరా చేయాలని, అలాగే కార్మికుల రక్షణ కోసం అందించే షూస్ కూడా నాణ్యమైనవి వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. గని పైభాగంలో కార్మికులు తమ సామాన్లు భద్రపరచుకునే గదుల్లో, సంచరించే ప్రదేశాల్లో తగిన లైటింగ్ ఏర్పాటు చేసి, రాత్రి వేళల్లో విషపురుగుల ప్రమాదాల నుంచి కార్మికులకు పూర్తి రక్షణ కల్పించాలని యూనియన్ గని యాజమాన్యంను కోరింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి పెట్టెం శ్రీనివాస్, గని పిట్ కార్యదర్శి భీమయ్య,ఇందారం ఓపెన్ కాస్ట్ పిట్ కార్యదర్శి జంగం మధు, అన్ని షిఫ్టుల కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.



## వేలాల గట్టు మల్లన్న స్వామిని దర్శించుకున్న ఎంపీ వంశీ కృష్ణ

**జైపూర్: జనవరి 3 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలంలోని వేలాల గ్రామంలో ఉన్న గట్టు మల్లన్న స్వామిని ఎంపీ వంశీకృష్ణ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన గిరి ప్రదక్షిణలో ఆయన భక్తులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి వచ్చే భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎంపీ వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో చర్చించారు.ముఖ్యంగా ఉత్సవాలు, ప్రత్యేక పర్వదినాల సమయంలో భక్తులకు రవాణా సౌకర్యంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పార్కింగ్, రహదారి సౌకర్యాలు, భద్రత వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు.గట్టు మల్లన్న స్వామి దర్శనానికి వచ్చే భక్తులు నిర్బంధాలు లేకుండా తమ ముక్కులు తీర్చుకునేలా ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు. ఆలయ పరిసరాల మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హిందువులను తప్పుతో పట్టించే విధంగా ముద్రించిన సంస్థపై అమ్మిన వ్యక్తులపై తగు చర్యలు తీసుకోవాలి

**మంచిర్యాల జిల్లా హిందూ సంఘాల ఐక్యవేదిక నాయకులు**



**మంచిర్యాల, 3, జనవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణం లో హిందువులను తప్పుతో పట్టించే విధంగా ముద్రించిన సంస్థపై అమ్మిన వ్యక్తులపై తగు చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా హిందూ సంఘాల ఐక్యవేదిక నాయకులు శనివారం డిమాండ్ చేశారు. ఈ మేరకు మంచిర్యాల స్టేషన్ ఆఫీసర్ కు శనివారం రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. హిందూ ధర్మంపై హిందూ దేవుళ్లను తక్కువ చేస్తూ ముద్రించిన( జీవించు మార్గము) జ్ఞాన గంగ అనే పుస్తకాల లో పేజీ నెంబర్ 286, 192 లో హిందూ దేవుళ్ళ పై తప్పుగా ముద్రించారని తెలిపారు. కొందరు మహిళలు హిందీ భాష మాట్లాడుతూ, తప్పుగా ముద్రించిన పుస్తకాలను విక్రయిస్తున్నారని, విక్రయిస్తున్న ఆ పుస్తకాలను పరిశీలించిన తర్వాత హిందూ దేవుళ్ళు అయినా బ్రహ్మ ,విష్ణు ,మహేశ్వరులను తక్కువ చుపిస్తూ కబీర్ సాహెబ్ అనే వ్యక్తిని గొప్పగా చూపిస్తూ , హిందూ దేవుళ్ళ కంటే గొప్పవాడిగా చూపిస్తూ ముద్రించబడిన పుస్తకాలను మంచిర్యాల పట్టణంలోని ఓవర్ బ్రిడ్జి వద్ద విక్రయిస్తుండగా అడ్డుకుని పోలీసులకు సమాచారం ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల ఐక్యవేదిక మంచాల జిల్లా నాయకులు కర్ణ కంటి రవీందర్, తోట కార్తీక్ జి రమేష్ యాదవ్, ఆర్ శ్రీనివాస్ ఆర్ మల్లేష్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సింగరేణి ఉద్యోగిని సీనియర్ స్టాఫ్ నర్స్‌కు సన్మానం



**మంచిర్యాల, 3, జనవరి ( ప్రజా జ్యోతి):** సింగరేణి కాలరీస్ బిసి అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో శనివారం జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమెకు ఘన నివాళ్లు అర్పించారు . సావిత్రిబాయి పూలే జయంతి పూరించుకొని ఆనవాయితే ప్రకారం ప్రతి సంవత్సరం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒక ఉత్తమ మహిళకు సన్మానం చేయడం జరుగుతుంది . ఈ సారి శ్రీమతి సరిత అనే సింగరేణి మహిళా ఉద్యోగిని అయిన సీనియర్ స్టాఫ్ నర్స్ ను అసోసియేషన్ ఆధ్వర్యం లో నాయకులు ,సిబ్బంది కలిసి ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమానికి కేవీ ప్రకాష్ అధ్యక్షతన వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సింగరేణి కాలనీ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ నల్లపూరి రమేష్ హాజరై ఈ సన్మాన సందర్భంగా శ్రీని సావిత్రిబాయి పూలే గురించి వివరించి ఆమె సేవలను కొనియాడారు

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**వాంకిడి, జనవరి 03(ప్రజాజ్యోతి ):** వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహ సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ భారత దేశంలో అణగారిన వర్గాల బాలికలకు విద్యను ఆశీదించిన మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. మనువాద సిద్ధాంతరను పాతరేసి బడుగు బలహీన వర్గాలకు దండుగ నిలిచిన భర్త జ్యోతిరావు పూలే సిద్ధాంతాలను పునికి పుచ్చుకున్న సావిత్రిబాయి పూలే ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహించి భారత మహిళలకు తోడుగా నిలిచారని ఆయనన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న సమతా సైనిక దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, వాంకిడి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ దీపక్ ముండ, లు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాయడా నికి జ్యోతి బా పూలే దంపతులే ఆదర్శమని, నేడు మనం అనుభవిస్తున్న రాజ్యాంగ ఫలాలు వారి పుణ్యమే అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామ్ నగర్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ధర్మ బాయి



పలువురు మహిళలు సావిత్రిబాయి పూలే త్యాగాల గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, ఉపాధ్యక్షులు దుర్గం సునీల్, కార్యదర్శి రోషన్ ఉప్రే, సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దర్గే, రాజేశ్వర్ ఉప్రే, వార్డు సభ్యులు విమల బాయి, సునీత దుర్గే బండే శంకర్,నాయకులు విట్టల్ అరుణ్ రమేష్, దుర్గం పెంటు, విద్యాసాగర్,పాండు జాడే, ప్రశాంత్ దుర్గే, దీపక్ దుర్గే, శ్రీనివాస్, స్వాగత్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగులారా...



**మంచిర్యాల, 3, జనవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి మాజీ ఉద్యోగులు,వారి జీవిత భాగస్వాములకు కార్పొరేట్ వైద్య సేవలకై రూ.40 వేలు లేదా 60 వేలు చెల్లించిన వారికి సీపిఆర్ఎంఎస్ పథకం 2018 సంవత్సరం నుంఛి అమలు పరుస్తున్నారు. వీరు ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ పెన్షన్,మెడికల్ కార్డ్ రెన్యువల్ కొరకు సమర్పించాలి. సింగరేణి వ్యాప్తంగా సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు మొత్తం 43 వేల 358 కార్డుదారులకు జీవిత భాగస్వామితో కలిపి మొత్తం 81 వేల 595 మందికి 8 లక్షల విలువగల వైద్య సౌకర్యం కోసం కంపెనీ ఒప్పందం చేసుకున్న హాస్పిటల్స్ నందు లభిస్తుంది. అయితే ఇప్పటి వరకు 66 వేల 902 మంది మాత్రమే సిపిఆర్ఎంఎస్ కార్డులను రెన్యూవల్ కొరకు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించారని, మిగతా 14,693 మంది లబ్ధిదారులు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించలేదని సంబదిత డిపార్టుమెంటు సింగరేణి అధికారులు ఇటీవలే తాజాగా ప్రకటించారు . కాబట్టి సీపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు వైద్యం కోసం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించాలి . ఇదిలా ఉంటె లైఫ్ సర్టిఫికెట్ సమర్పించిన వారికి వారి మెడికల్ కార్డులో ఎంత బ్యాలన్స్ ఉందో మొబైల్ ఫోన్ కు సింగరేణి సంస్థ సీపిఆర్ఎంఎస్ నుంచి మెసేజ్ లు వస్తున్నాయి. గతంలో పని చేసినప్పుడు, పదవి విరమణ పొందినప్పుడు ఉద్యోగి స్వంత మొబైల్ నెంబర్ లేదా తమ కుటుంబ సభ్యుల మొబైల్ ఫోన్ నంబర్ యాజమాన్యంకు తెలపడం జరిగింది. అయితే కొంత మంది తమ మొబైల్ నంబర్ ను వారి స్వంత కారణాలతో మార్చుకోవడం వలన అలాంటి మాజీ విశ్రాంత ఉద్యోగుల మొబైల్ నంబర్ యాజమాన్యం వద్ద లేకపోవడంతో వారికి మెసేజ్ రాక పోవడం వలన ఆందోళన చెందుతున్నారు. కావున యాజమాన్యం మెడికల్ కార్డ్ రెన్యూవల్ చేయని వారి పట్టిక సింగరేణి వెబ్ సైట్ లో ఉంచి, ఏరియా ఎటిబి సెల్ వారిని సంప్రదించాలని పత్రిక ప్రకటన విడుదల చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది . అత్యవసర పరిస్థితుల్లో వైద్యం కోసం హాస్పిటల్స్ కు వెళ్ళితే అక్కడ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించని వారికి వైద్యం లభించదు. సింగరేణి యాజమాన్యం ప్రచారం చేయాలి ...సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ....సీపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు వైద్యం కోసం డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ను సమర్పించని అంశం పై సింగరేణి యాజమాన్యం మెడికల్ కార్డ్ రెన్యూవల్ కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ గురించి విస్తృత ప్రచారం చేయాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్,మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు రాళ్లబండి రాజన్న శనివారం సంయుక్త ప్రకటనలో కోరారు . రిటైర్డ్ ఉద్యోగుల సిపిఆర్ఎంఎస్ కార్డు, వైద్య సేవలగురించి హాస్పిటల్స్ లిస్ట్ ప్రత్యేక వాట్స్ అప్ చాట్ బోట్ కొరకై మొబైల్ నంబర్ ప్రవేశ పెట్టి అన్ని వివరాలు 24/7 తెలిపే విధంగా యాజమాన్యం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు . సీపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు వైద్యం కోసం డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ను సమర్పించని ఉద్యోగులకు సమాచారం వాబు వారి మొబైల్ నెంబర్ మెసేజ్ రావడానికి వారు పని చేసిన ఏరియా లోని గని లేద డిపార్టుమెంటు లో పనిచేసిన మాజీ ఉద్యోగులు ఆయా ఏరియల ఎటిబిసెల్ కు వెళ్లి తమ మొబైల్ నంబెర్ ఉన్నదా లేద చెక్ చేసుకోవాలని , ఉంటె పర్వ్హా లేదని వారికి బ్యాలెన్సు మెసేజ్ లు వస్తాయని, లేకుంటే వారి మొబైల్ నెంబర్ ను సీపిఆర్ఎంఎస్ వెబ్ సైట్ లో నమోదు చేయమని అక్కడ కోరాలని నాయకులు సూచించారు .

## ఘనంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి..ఘన నివాళులు

- నేటి మహిళ లోకానికి ఆదర్శం సావిత్రిబాయి పూలే
- ఎస్సీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింజుపల్లి నర్సింగ్

**మంచిర్యాల, 3, జనవరి ( ప్రజా జ్యోతి):** నేటి మహిళ లోకానికి ఆదర్శం సావిత్రిబాయి పూలే అని ఎస్సీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింజుపల్లి నర్సింగ్ కొనియాడారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా లో ఎస్సీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూమాలలు వేసి నివాళులు అర్పించి సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల నియోజ కవర్గ ఎస్సీ సంఘం అధ్యక్షులు గుమ్మడి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింజుపల్లి నర్సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సింగు మాట్లాడుతూ,భారత మహిళా చైతన్యానికి ఆద్యురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అన్నారు. అజన్మాంతము తాడిత, పీడిత జనాల అభ్యున్నతి కోసం భర్త జ్యోతిరావు పూలే తో కలిసి పరితపించారని,మన దేశంలో ఏ ఆడపిల్ల అయినా తమ గుండెల్లో పెట్టుకోవాల్సిన ఏకైక వ్యక్తి సావిత్రిబాయి పూలే అన్నారు. మన దేశంలో ఆడపిల్లల చరిత్ర, వర్తమానం, భవిష్యత్తును అక్షరాలతో వెలిగించిన జ్ఞాన జ్యోతి భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, ఎన్నో అవమానాలను ఎదుర్కొని, ఎన్నెన్నో దాడులను ఎదుర్కొని, ఆడపిల్లలను బడిలోకి నడిపించారని అంటే ఆమె ఎంతో ధైర్యం గల ధీర వనిత అని చెప్ప వచ్చున్నారు. ప్రత్యేకంగా మహిళల కోసం 18 పాఠశాలలు ప్రారంభించి మహిళా విద్యకు ఆ రోజుల్లోనే పునాదులు వేసిన గొప్ప చరిత్ర గల మహిళ సావిత్రిబాయి పూలే అని, ఆమె స్త్రీలకు చదువు చెపుతున్న క్రమంలో ఎన్నో



అవమానాలను దాడులను ఎదుర్కొని మొక్కవోని ధైర్యంతో పాఠశాలలను ముందుకు నడిపిన దీర వనిత అన్నారు. మహిళా సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని ఏర్పాటు చేసి, లింగ సమస్యలతో పాటు కుల మత పితృస్వామ్య వ్యవస్థల అణచివేతకు వ్యతిరేకంగా సేవా మండల్ పోరాడిందని, అసత్యాలతో, అగ్రవర్ణ దురహంకారపు నిచ్చల మెట్ల కుల వ్యవస్థగా నిర్మితమైన సమాజంలో సత్యాన్ని సోదించడానికి మహాత్మ పూలే తో కలిసి సత్యశోధక్ సమాజ్‌ను ప్రారంభించి బాల్య వివాహాలకు, మూఢన మ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం. నాగరాజు, మంచిర్యాల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కాల్య సురేష్, మంచిర్యాల కార్పొరేషన్ అధ్యక్షులు జక్క మొగిలి, జిల్లా నాయకులు అరుణక్క నగర్ ప్రధాన కార్యదర్శి భోగ శంకర్ మహిళ విభాగం నియోజకవర్గ నాయకురాలు కన్నూరి మహేశ్వరి ఏరియా మహిళా నాయకురాలు రౌతు లక్ష్మి బేతి విజయలక్ష్మి నీలమ్మ మంత్రి జ్యోతి రౌతు శ్రద్ధ విజయ రజిత అనసూర్య కల్పన రాంబాయి నాయకులు ఏ కాంతయ్యు ఎస్ అంకుల్ ఎస్ కొమురయ్య శ్యాముల్ నిమ్మ రాజశేఖర్ బి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర అని యువతరానికి తెలియజేయాలినేటి యువతి సావిత్రిబాయి పూలేని ఆదర్శం తీసుకోవాలి

**వాంకిడి,జనవరి 03(ప్రజాజ్యోతి ):** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని ఎస్టి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో ఈరోజు డివైఎఫ్ఐ, కెవిపిఎస్ ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195 జయంతి వేడుకలు విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి దుర్గం అనిత మాట్లాడుతూ నేటి యువతి సావిత్రిబాయి పూలే ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వాలు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర అని నేటి యువతకి అందించాలి, నాడు సావిత్రిబాయి పూలే మొట్టమొదటి ఉపాధ్యాయులుగా ఈ దేశంలో మహిళలకు చదువు అందించింది, మహిళలని ముందుండి నడిపించింది, మంచి మార్గాన్ని చూపెట్టింది, ఆ మన్నించిన ఈ స్ఫూర్తి ఈరోజు ప్రతి ఒక్క మహిళ తీసుకొని ఈ దేశంలో జరుగుతున్న అన్యాలని ఖండించాలని మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని మహిళా చట్టాలను పకడ్బందీగా చేయాలని అన్నారు, మహిళా అంటే వంటింటికి పరిమితం కాదు, ఈ దేశానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు, ఈ దేశంలో అమ్మాయిల పైన రోజురోజుకు అనేకదారులు జరుగుతున్నాయి వీటిని ప్రతి ఒక్కరు ఖండించాలి ఆ దాడులు జరగకుండా ప్రభుత్వాలు చూడాలని అన్నారు, ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్ గొడిసెల కార్తీక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి నంది పద్మ, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్ మరియు పీఎంఆర్సి అధికారి శకుంతల హాస్టల్ వార్డెన్ ఎండి అలీ, ఏఎన్ఎం శ్రీదేవి విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వాంకిడి మండలంలోని కనర్గావ్ గ్రామంలో మహాత్మా జ్యోతిబా పూలే

**సావిత్రిబాయి పూలే నూతన విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం**

**వాంకిడి, జనవరి 03(ప్రజాజ్యోతి ):** వాంకిడి మండంలోని గ్రామం కానర్ గావ్ లో ఘనంగా జరిగింది. సామాజిక సమానత్వం, విద్యా వికాసం, అణగారిన వర్గాల అభ్యున్నతికి తమ జీవితాలను అంకితం చేసిన ఈ మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ గ్రామంలో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క బీజేపీ జిల్లా అధ్యక్షులు ముఖ్య అతిథిగా పాల్గొని మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే చిత్రాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూడ కులవ్యవస్థకు, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన జ్యోతిబాసావిత్రిబాయి పూలేలు నేటి సమాజానికి మార్గదర్శకులని అన్నారు. ముఖ్యంగా స్త్రీ విద్య, సామాజిక న్యాయం కోసం వారు చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాలి మహా సంఘ రాష్ట్ర ఉప అధ్యక్షులు నారాయణ గుర్నులే మెంగజీ మండల అధ్యక్షులు వాడై బాపూరావు ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ పాల్గొని పూలే దంపతుల సేవలను కొనియాడారు. ఈ విగ్రహాల ఆవిష్కరణతో గ్రామంలో సామాజిక చైతన్యం మరింత పెరుగుతుందని, పూలే దంపతుల ఆశయాలు యువతకు దిశానిర్దేశం చేస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. సమానత్వం, విద్య, న్యాయం అనే విలువలను ఆచరణలో పెట్టడమే ఈ మహనీయులకు నిజమైన నివాళి అని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలిపారు.



# స్వామి వివేకానంద జయంతి భారతీయ జనతా పార్టీ టోర్నమెంట్



**వాంకిడి,జనవరి 03(ప్రజాజ్యోతి ) :** భారతీయ జనతా పార్టీ వాంకిడి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ముఖ్య అతిధుల విచ్చేసిన మొదటగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం టాస్ వేసి మ్యాచ్ ని ప్రారంభించిన ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రోత్సహించడానికి క్రికెట్ క్రీడలో రాణించడానికి ఉద్దేశంతో కేలో ఇండియాలో భాగంగా మ్యాచ్ని ప్రారంభించడం జరిగింది అదేవిధంగా ఈ క్రీడల పట్ల యువకులబంద స్నేహబంధం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ సర్పంచులు చునార్కర్ సతీష్ మరియు పందరం సురేష్ భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్ ఉప సర్పంచ్ దీపక్ బీజేవైఎం వాంకిడి మండల అధ్యక్షుడు మండోకర్ వికాస్ బిజెపి నాయకులు దుర్గం ప్రశాంత్ వార్డు సభ్యులు బండి శంకర్ వికాస్ షాహిద్ బిజెపి నాయకులు దుర్గం వానేష్ దుర్గం అక్షయ్ గణేష్ కుందన్ నాగేష్ స్థాయి తదితరులు పాల్గొన్నారు.

# కౌటాల వాహిని పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలుపూల దండలు వేసి నివాళులు అర్పించిన వాహిని స్కూల్ ఆఫ్ ఎక్సలెంట్ కరస్పాండెంట్ దుర్గం



**మారుతికౌటాల: డిసెంబర్ 3, సిర్పూర్ (టి) నియోజకవర్గస్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని కౌటాల మండల వాహిని స్కూల్ ఆఫ్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి కార్యక్రమాన్ని వాహిని స్కూల్ కరస్పాండెంట్ దుర్గం మారుతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. రెస్పాండెంట్ దుర్గం మారుతి, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులతో కలిసి సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూల దండలు వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాహిని స్కూల్ కరస్పాండెంట్ దుర్గం మారుతి మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3 న జన్మించారనీ, భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా ఆమె చేసిన సేవలు, ముఖ్యంగా మహిళా విద్య కోసం, అణచివేతకు గురైన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. భారతదేశంలో మొదటి మహిళా పాఠశాలను స్థాపించి మహిళలకు విద్య అందించే విధంగా పునాది వేసిన ఘనత సావిత్రిబాయి పూలేకు దక్కుతుందన్నారు. ఆమె జీవితం త్యాగం, ధైర్యం, సేవా భావానికి నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. మహిళలకు, దళితులకు విద్య అనేది అసాధ్యంగా ఉన్న పరిస్థితుల్లో, అనేక అవమానాలు, అడ్డంకులు, ఇబ్బందులను ఎదుర్కొంటూ కూడా విద్యా దీపాన్ని వెలిగించిన గొప్ప మానవతా మూర్తి సావిత్రిబాయి పూలే అని, ఆమె స్థాపించిన పాఠశాలలు నేటి సమానత్వ సమాజానికి మార్గదర్శకాలుగా అయ్యాయని తెలిపారు. విద్యే నిజమైన ఆయుధం అనే సత్యాన్ని తన జీవితంతో నిరూపించిన ఆదర్శ మహిళ సావిత్రి బాయి పూలే అని, నేటి తరానికి ఆమె చూపిన మార్గం ఎంతో ప్రేరణాత్మకం. బాలికల విద్య, మహిళా సాధికారత, సామాజిక న్యాయం వంటి విలువలను మరింత బలంగా అమలు చేయడమే ఆమెకు మనం చేసే నిజమైన నివాళి అన్నారు. ఈ జయంతి సందర్భంగా విద్యతో కూడిన సమానత్వ సమాజ నిర్మాణానికి, సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కొరకు విద్యావేత్తలు, మేధావులు, సేవ, సామాజిక, ప్రజా సంఘాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు

# నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి



**మంచిర్యాల, 3, జనవరి ( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ ఆదేశాల మేరకు, జిల్లా విద్యార్థి విభాగం, జిల్లా నాయకుల ఆధ్వర్యంలో, మంచిర్యాల జిల్లా లైబ్రరీలోని నిరుద్యోగులు, విద్యార్థులతో శనివారం కీలక సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశం లో రాష్ట్రంలోని నిరుద్యోగ యువత, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విస్తృతంగా చర్చించి, వాటి పరిష్కారానికి దిశానిర్దేశం చేసారు. సమావేశంలో విద్యార్థి విభాగం నాయకులు దీపక్ కుమార్, మహేష్లు మాట్లాడుతూ, నిరుద్యోగం, విద్యా వ్యవస్థ పతనం, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా లక్షలాది మంది యువత భవిష్యత్ అంధకారంలోకి నెట్టబడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్ను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, నోటిఫికేషన్లు ప్రకటించకుండా మాట తప్పడం ద్వారా యువతను మోసం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు గాల్లో కలిసిపోయాయని, జాబ్ క్యాలెండర్ పేరుతో కాలయాపన చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని, ఖాళీ పోస్టుల భర్తీకి స్పష్టమైన టైమ్‌లైన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కొనసాగిస్తే, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు, విద్యార్థులతో కలిసి ఉధృతమైన ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. త్వరలోనే తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ అధ్యక్షతన పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ, తీన్మార్ మల్లన్న ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, మన రాజ్యాధికారం సాకారం అవుతుందని స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు సిపతి సాయి కుమార్, జిల్లా నాయకులు , కార్యకర్తలు, నిరుద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వాంకిడి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా అక్రమ పట్టాలపై ఆందోళన

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 03 ప్రజా జ్యోతి:** వాంకిడి మండల తహసీల్దార్ కార్యాలయంలో అక్రమంగా పట్టాలు జారీ అయ్యాయంటూ బాధిత రైతులు తీవ్ర ఆందోళనకు దిగారు. తమ భూమిని వేరొకరి పేరపై పట్టా చేశారని ఆరోపిస్తూ, న్యాయం చేయాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులు తమ భూములు తమకే అప్పగించాలని, అక్రమంగా జారీ చేసిన పట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ధర్నాకు మద్దతుగా స్థానికులు కూడా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అక్రమ పట్టాల జారీపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారిని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే బాధితులకు న్యాయం చేయాలంటూ ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారడమే కాకుండా, సామాజిక మాధ్యమాల్లో కూడా విస్తృతంగా ప్రస్తావనకు వచ్చింది. పరిస్థితిని గమనించిన అధికారులు శాంతిభద్రతలు దృష్టిలో ఉంచుకుని అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం ఈ అంశంపై ఎలా స్పందిస్తుందో, బాధితులకు న్యాయం జరుగుతుందో చూడాల్సి ఉంది.

# కాగజ్ నగర్ పట్టణంలో మున్సిపల్ కార్మికులు సమ్మె చెసిన పట్టించుకోనిఉన్నతాధికారులు...

**కార్మికులు సమస్యలు పరిష్కరించాలని, వంటవార్పు... ముంజం ఆనంద్ కుమార్ (సిపీఎం)**

**చింతల మానేపల్లి:జనవరి 03,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్పట్టణజంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట గత 12రోజులనుండికార్మికులు వేతనాలు, పి ఎఫ్ డబ్బులు చెల్లించాలని ధర్నా చెసిన అధికారులు పట్టించుకోవడంలేదని, ఉదయం 10గంటల నుండి మున్సిపల్ కార్యాలయంముందు మున్సిపల్ కార్యాలయంముందు వారి సమస్యల పరిష్కరించాలని, అధికారులను ఎవ్వరిని కార్యాలయం లోకి పోనివ్వకుండా ముట్టడి చేస్తున్న,ఇప్పటికీ జిల్లా పాలనాధికారి కలెక్టర్ స్పందించకపోవడం బాధాకరవిషయమని, రాత్రి 9గంటలైన అధికారులు స్పందించనందున మున్సిపల్ కార్మికులు వంటవార్పు చేస్తున్నారు. ఉదయం నుండి రాత్రి 9గంటల వరకుకూర్చున్న స్పందిచనందునకార్మికులు అధికారులపై అగ్రహించారు. సమస్యలు పరిష్కరించే వరకు తగ్గేది లేదని, వేతనాలు, పి ఎఫ్ డబ్బులు చెల్లించేవరకు. సమ్మె కోనసాగుతుందని, బెదిరింపులకు, భయపడేది లేదని. సమ్మె ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారని ఒక ప్రకటనలో ఆనంద్ కుమార్పేర్కొన్నారు..



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి పూలమాల వేసి నివాళులు అర్పించిన సహా రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.,కమలాకర్

**ఆదిలాబాద్:జనవరి 3, సిర్పూర్ (టి) నియోజకవర్గస్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి కార్యక్రమాన్ని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా ప్రచార కార్యదర్శి తాళ్ల రవీందర్ ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సమాచార హక్కు రక్షణ చట్టం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కమలాకర్, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు జైవంత్ రావ్, సంవిధాన్ బచావో దేశ్ బచావ్ జిల్లా అధ్యక్షులు సంతోష్, దళిత జేఏసీ ప్రెసిడెంట్ కాంబ్లే ప్రజ్ఞ శీల్ హాజరై సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3 న జన్మించారనీ, భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా ఆమె చేసిన సేవలు, ముఖ్యంగా మహిళా విద్య కోసం, అణచివేతకు గురైన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. భారతదేశంలో మొదటి మహిళా పాఠశాలను స్థాపించి మహిళలకు విద్య అందించే విధంగా పునాది వేసిన ఘనత సావిత్రిబాయి పూలేకు దక్కుతుందన్నారు. ఆమె జీవితం త్యాగం, ధైర్యం, సేవా భావానికి నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. మహిళలకు, దళితులకు విద్య అనేది అసాధ్యంగా ఉన్న పరిస్థితుల్లో, అనేక అవమానాలు, అడ్డంకులు, ఇబ్బందులను ఎదుర్కొంటూ కూడా విద్యా దీపాన్ని వెలిగించిన గొప్ప మానవతా మూర్తి సావిత్రిబాయి పూలే



అని, ఆమె స్థాపించిన పాఠశాలలు నేటి సమానత్వ సమాజానికి మార్గదర్శకాలుగా అయ్యాయని తెలిపారు. విద్యే నిజమైన ఆయుధం అనే సత్యాన్ని తన జీవితంతో నిరూపించిన ఆదర్శ మహిళ సావిత్రి బాయి పూలే అని, నేటి తరానికి ఆమె చూపిన మార్గం ఎంతో ప్రేరణాత్మకం. బాలికల విద్య, మహిళా సాధికారత, సామాజిక న్యాయం వంటి విలువలను మరింత బలంగా అమలు చేయడమే ఆమెకు మనం చేసే నిజమైన నివాళి అన్నారు. ఈ జయంతి సందర్భంగా విద్యతో కూడిన సమానత్వ సమాజ నిర్మాణానికి, సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కొరకు విద్యావేత్తలు, మేధావులు, సేవ, సామాజిక, ప్రజా సంఘాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు వందన, జ్యోతి, లక్ష్మి, సునీత, సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి పోచన్న, సత్యనారాయణ, ఆదిలాబాద్ మండల అధ్యక్షులు భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్(డి) పార్టీ లో భారీ చేరికలు పార్టీ కండవలు కప్పి ఆహ్వానించిన వ్యవస్థాపకులు నరాల సత్యనారాయణ

**సిర్పూర్(టి) జనవరి 3, ఆర్టిఐ నిఘా న్యూస్:** రిపోర్టర్ కబీర్ అహ్మద్:బి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని కాగజ్ నగర్ మండలంలో ఉన్న మైనారిటీ పంక్షన్ హాలు లో ఏర్పాటు చేసిన తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ సమావే శంలో పార్టీ వ్యవస్థాపకులు నరాల సత్యనారాయణ, సమక్షంలో భారీ చేరికలు, టిఆర్ఎస్ (డి) పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్, మహిళ ప్రధాన కార్య దర్శి తోడేటి స్వరూపలతో కలిసి పార్టీ కండవలు కప్పి పార్టీ లో ఆహ్వానించిన వ్యవస్థాపకులు నరాల సత్యనారాయణ, టిఆర్ ఎస్(డి) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు లతో కలిసి పార్టీలో చేరిన కడారి శ్రీనివాస్ కు రాష్ట్ర సహాయక కార్యదర్శిగా,రాటే రవీందర్ కు రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా,కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఉప్పరి నాగేష్,కార్యదర్శిగా దుర్గం మారుతి,ఆసిఫాబాద్ నియోజక వర్గ ఇన్చార్జిగా బైరగోని సతీష్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురా లుగా ఏర్పుల లక్ష్మి,జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాడావి స్వరూప, జిల్లా సహాయక కార్య దర్శిగా ఈరవేణి వెంకటేష్ జిల్లా ఉపాధ్య క్షులుగా గాదే సురేష్,జిల్లా కోశాధి కారిగా నాగోసే మొండి,జిల్లా రైతు విభాగం అధ్యక్షులుగా సింగం నాగేష్,జిల్లా మైనారిటీ అధ్యక్షు లుగా మహమ్మద్ కబీర్ అహ్మద్ లను నియమించారు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం లో టిఆర్ఎస్(డి) పార్టీ జిల్లా అధ్యక్షులు ఉప్పరి నాగేష్ మాట్లాడుతూ.. ప్రజారాజ్యధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేశానని అన్నారు. తనతో పాటు తన అనుచరులు కూడా టిఆర్పి పార్టీని వీడారని అన్నారు. దాంతో మనస్తాపం చెందానని అన్నారు.అదేవిధంగా కొన్ని అంతర్గత అనివార్య కార ణాల వల్ల పార్టీని వీడు తున్నా నని ఇక ఆ పార్టీలో కొనసాగే ప్రసక్తే లేదని అన్నారు.తెలంగాణ రాజ్యా ధికార పార్టీకి



తనకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించారు. టిఆర్పి పార్టీని రాజీనామా చేస్తూ తెలంగాణ రక్షణ సమితి డెమొక్ర టిక్ పార్టీ వ్యవస్థాపకులు నరాల సత్యనా రాయణ సమక్షంలో తెలంగాణ రక్షణ సమితి డెమో క్రటిక్ పార్టీలో చేరారు. టిఆర్ఎస్ డీ పార్టీ వ్యవస్థాపకులు నరాల సత్యనారా యణ మాట్లాడుతూ.. కొమురం భీం జిల్లాలోని రెండు నియోజక వర్గాల నుండి మా పార్టీలో చేరి రాష్ట్ర స్థాయి పదవు లతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, కొమురం జిల్లాలోని సిర్పూర్(టి) ఆసిఫాబాద్ రెండు నియోజకవర్గల నుండి పదవి బాధ్యతలు స్వీకరించడం అభినందనీయమని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయిలో రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. పార్టీలో అందరూ కష్టపడి పని చేయాలని పార్టీలో కష్టపడి పని చేస్తే మంచి భవిష్య త్తుఉంటుందని అన్నారు పార్టీఅభివృద్ధే లక్ష్యంగా పనిచేసే వారికి పెద్ద పీట వేస్తామని కష్టపడే వారికి ఉన్నత పదవులు ఇస్తామని అన్నారు. రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపల్ కార్పొరేషన్ జిహెచ్ఎంసి ఎన్నికల్లో టిఆర్ఎస్ డి పార్టీ పోటీ చేస్తుందని అన్నారు. తమ పార్టీలో 33 జిల్లాల నుండి భారీ చేరికలు జరుగుతున్నాయని ప్రజలు మార్పు కోరుకుంటున్నా రని అన్నారు.



# నావేగూడ లో పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ

**వాంకిడి జనవరి 03(ప్రజాజ్యోతి ):** వాంకిడి మండల కేంద్రంలోని నావేగూడ గ్రామపంచాయతీలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పశువైద్య అధికారి డాక్టర్ శరణ్య మేడం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా నావేగూడ గ్రామ సర్పంచ్ మడవి శేకు , ఉప్ప సర్పంచ్ బెందరే మురళిదార్ గారు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశు వుల ఆరోగ్య పరిరక్షణకు నట్టల నివారణ ఎంతగానో ఉపయోగ పడుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, లాలజి పాల్గొని పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. అలాగే గ్రామస్తులు మాజీ ఉప్ప సర్పంచ్ వాడయి శంకర్, చౌరే వెంకటేష్, లెండిగురే కోండు, శెండె శ్రీరాం, శేండే శ్రీకంత్, శెండే సతిష్, వాడయి రాము తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంతో పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, రైతులకు ఆర్థిక నష్టం తగ్గుతుందని నిర్వాహకులు తెలిపారు.

# వైద్య అర్హతలు లేకుండా క్లినిక్ నిర్వహించిన నిందితుడి అరెస్ట్



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 3 ప్రజా జ్యోతి :** వైద్య అర్హతలు లేకుండా క్లినిక్ నిర్వహిస్తూ అమాయక ప్రజలను మోసం చేసిన నిందితుడిని కాగజ్‌నగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో చికిత్స పేరుతో ఇచ్చిన అధిక మోతాదు ఇంజెక్షన్ల వల్ల ఓ బాలిక మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే, కోయవాగు గ్రామానికి చెందిన మాదరవేణి అక్షర (తండ్రి: రవికుమార్) అనారోగ్యంతో బాధపడుతుండగా, తల్లిదండ్రులు ఆమెను నిందితుడి క్లినిక్‌కు తీసుకువచ్చారు. నిందితుడు బాలికకు సీబీపీ, వైడల్ రక్తపరీక్షలు చేసి, చేతికి క్యానుల పెట్టి గ్లూకోజ్ ఎక్కించాడు. అలాగే వాంతులు తగ్గించేందుకు “వామికైండ్” ఇంజెక్షన్ ఇచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. మూడో రోజు కూడా వాంతులు తగ్గకపోవడంతో మళ్లీ ఇంజెక్షన్ ఇచ్చి, కాగజ్‌నగర్‌లోని ఓ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు అబ్డామిన్ స్కానింగ్ కోసం రిఫర్ చేశాడు. స్కానింగ్ రిపోర్టులో కిడ్నీ నుంచి మూత్రం ద్వారా రక్తం కోల్పోతున్నట్లు తేలడంతో, బాలికను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని రైన్‌బో ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి నీలోఫర్ ఆసుపత్రికి రిఫర్ చేయగా, చికిత్స పొందుతూ 29-12-2025 తేదీన బాలిక మృతి చెందింది. పోలీసుల విచారణలో నిందితుడు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, సర్ సిల్క్ కాలనీ, కాగజ్‌నగర్‌కు చెందిన తన్నేరు బిక్షపతి (తండ్రి: నారాయణ, వయసు: 44)గా గుర్తించారు. మధు నర్సింగ్ హోమ్‌లో పనిచేసిన అనుభవం ఉన్నప్పటికీ, తగిన వైద్య అర్హతలు లేకుండానే 2010 సంవత్సరంలో కోయవాగు గ్రామంలో స్నేహితుడి పేరుతో ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేసి క్లినిక్ నిర్వహిస్తున్నట్లు తేలింది. అధిక డోసుల ఇంజెక్షన్లు ఇవ్వడం వల్ల బాలిక కిడ్నీలు దెబ్బతిని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కాగజ్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. కుమార స్వామి తెలిపారు.

## కోసిని గ్రామపంచాయతీలో కరెంటు సమస్య పరిష్కరించా లని విద్యుత్ అధికారులకు వినతి పత్రం సమర్పించినగ్రామ సర్పంచ్ వసాకే హనుమంతు

కాగజ్ నగర్ కోసిని: డిసెంబర్ 3, సిర్పూర్ టి నియోజకవర్గస్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని కాగజ్నగర్ మండలం కోసిని గ్రామ పంచాయతీలో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కోసిని గ్రామ సర్పంచ్ వసాకే హనుమం తు ఆధ్వర్యంలో గ్రామ రైతులు విద్యుత్ శాఖ అధికారులను కలిసి వినతి పత్రం సమర్పిం చారు. అనంతరం కోసిని గ్రామ సర్పంచ్ వసాకే హనుమంత మాట్లాడుతూ..గ్రామ పరిధిలోని పొలం బాటలలో విద్యుత్ పోలువంగి ఉండటం, అనేక చోట్ల విద్యుత్ తీగలు ప్రమాదకరంగా కిందకు వేలాడుతూ ఉండటంతో రైతులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వ్యవసాయ పనుల సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఇ జాడి



ఉత్తం అదేవిధంగా ఏడి, ఏఈ లకు విద్యుత్ సమస్య గురించి వివరించారు. గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. దీనికి స్పందించిన విద్యుత్ అధికారులు త్వరలోనే సమస్యలను పరిశీలించి అవసర మైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోసిని గ్రామ రైతులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమానవసేవే మాధవసేవ!

మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథ్డ్ రమేష్

కెరమేరి జనవరి 3, ప్రజా జ్యోతి కెరమేరి మండల కేంద్రంలోని ముకదాంగూడా గ్రామపంచాతి జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ ని ఆశ్రయించిన రోగుల కుటుంబ సభ్యులు. మహారాజుగూడా కు చెందిన జాదవ్ సుభాష్ కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని స్వయంగా రిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కి వెళ్లి రోగిని అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించి రిమ్స్ డైరెక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్య చికిత్స కొరకు భర్తీ చేయించడం జరిగింది.నారాయణగూడ చెందిన ఇద్దరు రోగులు దవడ క్యాన్సర్, పిత్తాశయరాళ్ల వ్యాధితో బాధపడుతున్న వారికి ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా చైర్మన్



రాథోడ్ రమేష్ దగ్గరుండి అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించారు. దవడ క్యాన్సర్కు హైదరాబాదు ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి వారం రోజుల్లో ఉచితంగా ఆపరేషన్ చేయించే విధంగా చర్యలు తీసుకున్నారు.

## బిర్నంది లో సావిత్రి భాయి పూలే జన్మదిన వేడుకలు

ఖానాపూర్ జనవరి 3 (ప్రజా జ్యోతి): మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఖానాపూర్ మండలంలోని బీర్ నంది జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను జె వనజ బి శ్రీదేవి శ్రీవాణి లలితలను హై స్కూల్ హెచ్ ఎం జి ఎల్ వి ప్రసాద్ పంచాయతీ సెక్రటరీ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి నారాయణ ముత్తన్న రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు ఏ రంగాల్లో నైనా మహిళలు ముందుండాలన్న ఉద్దేశంతో స్ఫూర్తినిచ్చిన సావిత్రిబాయి పూలే ఆశాలకు అనుగుణంగా మెలగాలని పలువురు అన్నారు







రెసిడెన్షియల్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మహిళా ఉపాధ్యాయురాలుని సన్మానించిన ఉపాధ్యాయులు

ఆదిలాబాద్ టౌన్ జనవరి 3 ( ప్రజాజ్యోతి): అదిలాబాద్ లోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం సావిత్రి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయురాలు అయిన హరికని తోటి ఉపాధ్యాయులు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి అని తనను మహిళలు అందరూ ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని,దేశ అభివృద్ధికి మహిళా అభివృద్ధికి చదువు ఒక్కటే మార్గం అని నమ్మి గొప్ప మహిళామణి సావిత్రి పూలే బాయి అని కొనియాడారు. ఆశయ సాధనలో ప్రతి మహిళలు పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికాంత్ రెడ్డి, గణేష్, రాజన్న, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## కెరమేరి సవర్కెడ పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

పూల దండలు వేసి నివాళులు అర్పించిన కొడే తులిరామ్ సర్పంచ్

కెరమేరి డిసెంబర్ 3, ప్రజా జ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమేరి మండల మండల కేంద్రంలోని సవర్కేడ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులతో కలిసి సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూల దండలు వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3 న జన్మించారనీ, భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా ఆమె చేసిన సేవలు, ముఖ్యంగా మహిళా విద్య కోసం, అణచివేతకు గురైన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. బాలికల విద్య, మహిళా సాధికారత, సామాజిక న్యాయం వంటి విలువలను మరింత బలంగా అమలు చేయడమే ఆమెకు మనం చేసే నిజమైన నివాళి అన్నారు. ఈ జయంతి సందర్భంగా విద్యతో కూడిన సమానత్వ సమాజ నిర్మాణానికి, సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కొరకు విద్యావేత్తలు, మేధావులు, సేవ, సామాజిక, ప్రజా సంఘాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది గ్రామస్తులుమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కెరమేరి లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలుపూల దండలు వేసి నివాళులు అర్పించిన మాలి సంఘము మండలం అధ్యక్షుడు

కెరమేరి డిసెంబర్ 3, ప్రజా జ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమేరి మండలం లో మహాత్మ జ్యోతిబాపూలే సతీమణి సావిత్రిబాయి పూలే ఈరోజు మండలంలోని195 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మాలి సంఘం అధ్యక్షుడు కొత్రంగే తిరుపతి ఉపాధ్యక్షుడు మొహర్లే నాగేష్ ఆధ్వర్యంలోని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూల దండలు వేసి నివాళులు అర్పిం చారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3 న జన్మించారనీ, భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా ఆమె చేసిన సేవలు, ముఖ్యంగా మహిళా విద్య కోసం, అణచివేతకు గురైన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. భారతదేశంలో మొదటి మహిళా పాఠశాలను స్థాపించి మహిళలకు విద్య అందించే విధంగా పునాది వేసిన ఘనత సావిత్రిబాయి పూలేకు దక్కుతుందన్నారు. ఆమె జీవితం త్యాగం, ధైర్యం, సేవా భావానికి నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. మహిళలకు, దళితులకు విద్య అనేది అసాధ్యంగా ఉన్న పరిస్థితుల్లో, అనేక అవమానాలు, అడ్డంకులు, ఇబ్బందులను ఎదుర్కొంటూ కూడా విద్యా దీపాన్ని వెలిగించిన గొప్ప మానవతా మూర్తి సావిత్రిబాయి పూలే అని, ఆమె స్థాపించిన పాఠశాలలు నేటి సమానత్వ సమాజానికి మార్గదర్శకాలుగా అయ్యాయని తెలిపారు. విద్యే నిజమైన ఆయుధం అనే సత్యాన్ని తన జీవితంతో నిరూపించిన ఆదర్శ మహిళ సావిత్రి బాయి పూలే అని, నేటి తరానికి ఆమె చూపిన మార్గం ఎంతో ప్రేరణాత్మకం. బాలికల విద్య, మహిళా సాధికారత, సామాజిక న్యాయం వంటి విలువలను మరింత బలంగా అమలు చేయడమే ఆమెకు మనం చేసే నిజమైన నివాళి అన్నారు. ఈ జయంతి సందర్భంగా విద్యతో కూడిన సమానత్వ సమాజ నిర్మాణానికి, సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కొరకు విద్యావేత్తలు, మేధావులు, సేవ, సామాజిక, ప్రజా సంఘాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో గ్రామస్తులుమహిళలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన మైనార్టీ మహిళలు రుణాల కోసం దరఖాస్తులకు ఆహ్వానం

**జిల్లా అల్ప సంఖ్యాకుల సంక్షేమ అధికారి ఆర్ మోహన్ సింగ్ వెల్లడి**

**ఖానాపూర్ జనవరి 3( ప్రజా జ్యోతి ):** తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అల్ప సంఖ్యాకుల సంక్షేమం పేరా జిల్లాలో గల మైనార్టీ మహిళల కోసం ప్రత్యేక రుణాలతో పాటు ఇతరత్రా ఉపాధి పథకాలను ఏర్పాటు చేసిందని జిల్లా అల్పసంఖ్యాకుల సంక్షేమ అధికారి ఆర్ మోహన్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారునిర్మల్ జిల్లాలోని మైనార్టీ కి చెందిన మహిళలు ఫకీర్, దూదేకుల వర్గాలకు చెందిన వారు ప్రభుత్వం అందించే రుణాలైనా రేవంత్ అన్నాక సహారా మిస్కినో తదితర సంక్షేమ పథకాలకు స్వయం ఉపాధి కింద అర్హత గలవారు ఈనెల ఐదు నుండి 10 జనవరి వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు ఇందులో తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కింద ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన రేవంతన్న సహారా మిస్కినో కోలియో సంక్షేమ పథకాల కోసం ఆన్లైన్ లో టీజీవో వి ఎం ఎం ఎస్. సి జి జి. జి ఓ వి. ఇన్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని ఇందిరమ్మ మైనార్టీ మహిళా యువజన వితంతులు విడాకులు పొందిన వాళ్లు, అనాధలు,అవివాహిత మహిళలు చిన్న వ్యాపారాల కొరకు ఒక్కొక్కరికి 50,వెల రూపాయల ఆర్థిక సహాయం ఈ పథకం ద్వారా ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. మరిన్ని వివరాల కొరకు నిర్మల్ జిల్లాలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం రూమ్ నెంబర్ ఎఫ్ 3 లో సంప్రదించాలని జిల్లా అల్పసంఖ్యాకుల సంక్షేమ అధికారి ఆర్ మోహన్ సింగ్ అన్నారు.

# ఎస్ఐఆర్ 2002 తో, ఓటర్ల మ్యాప్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 3 ,( ప్రజాజ్యోతి ):** ఎస్.ఐ.ఆర్ 2002 జాబితాతో 2025 ఓటర్ల జాబితా ఓటర్ల మ్యాప్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్రత్యేక సమగ్రత వలన ఓటర్ల జాబితాపై అధికారులతో, రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ విసిలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి, కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ జాబితా కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2002 లో చేసిన ఎస్ఐఆర్ తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్ర ఎస్ఐఆర్ ఓటరు జాబితా మ్యాపింగ్ ఇప్పటివరకు 41 శాతం పూర్తయిందని, రాబోయే 15 రోజులలో కనీసం 70 శాతం మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ 2002 ను ఎస్ఐఆర్ 2025 లింకేజీ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఆయా అధికారులకు నిర్దేశించిన లక్ష్యం ప్రకారం పని చేయాలని పేర్కొన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బిఎల్ఓ సూపర్వైజర్లతో ఎప్పటి కప్పుడు సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకొని , ఎస్ఐఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమీషనర్‌ని కలిసిన బీజేపీ సీనియర్ నాయకులు

**నిర్మల్, జనవరి 03 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో మున్సిపాలిటి ముసాయిదా ఓటర్ లిష్టు తప్పుల తడకగా చేయబడిందని గ్రామాలలోని ఓరట్లను నిర్మల్ వార్డులలో చేర్చడం, ఆ వార్డు కి సంబంధం లేని ఓ వర్గం వ్యక్తుల ఓట్ల ను హిందు మెజారిటి వార్డులలో అక్రమంగా చేర్చడం జరిగిందని వీటిని వెంటనే తొలగించాలని ఈ రోజు నిర్మల్ మున్సిపల్ కమీషనర్ గారిని కలిసిన జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు శ్రీ అంజు కుమార్ రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్ రెడ్డి, అసెంబ్లి కన్వనర్ శ్రీ గాదె విలాస్.ఈ విషయంలో కమీషనర్ వెంటనే స్పందించి గతంలో 2019 లో ఉన్న మున్సిపల్ ఓటర్ లిష్ట్ ని పరిశిలిస్తూ తప్పులను సరిదిద్దుతున్నామని త్వరలో కొత్త లిష్ట్ లో అన్ని సవరణలు జరుగుతాయని హామీ ఇవ్వడం జరిగింది.



# నూతన ఎస్సైని కలిసిన చామనపల్లి గ్రామ సర్పంచ్ గ్రామస్తులు

**లక్ష్మణ చాంద, జనవరి 3 (ప్రజా జ్యోతి):** మండలంలో నూతన ఎస్సైగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్. శ్రావణి ఎస్సైని చామనపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మి సుదర్శన్ తో పాటు గ్రామస్తులు శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి ఎస్సైని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారెడ్డి, మాజీ సర్పంచ్ గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ రమణ, కొమ్ముల మోహన్ రెడ్డి ఉన్నారు.






# ప్రభుత్వ భూమిని కాపాడాలనీ కలెక్టర్‌కు ఫిర్యాదు

**సారంగాపూర్, జనవరి 03, ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గతంలో 1990లో 142 సర్వే నెంబర్ నుండి 147 సర్వే నెంబర్ వరకు పక్క ఇండ్ల కొరకు ప్రభుత్వం కొనుగోలు చేసిందని దీంట్లో 42 ఇల్లు కట్టుకొని నివసిస్తున్నారని,మిగతా స్థలంలో కొందరు లబ్ధిదారులు అనివార్య కారణాలవల్ల కట్టుకోలేకపోయారని, ఇప్పుడు ఆ భూమిలో కొందరు కబ్జా చేసి రెండు రోజుల నుండి రేకులు షెడ్లు వేస్తున్నారని, ఈ విషయాన్ని స్థానిక తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. గతంలో 2019లో స్థానిక తహసిల్దార్ దృష్టికి కబ్జా చేస్తున్నారని పిర్యాదు చేసిన వెంటనే స్పందించి ప్రభుత్వానికి సంబంధించిన భూమి అని బోర్డు ఏర్పాటు చేశారని అన్నారు.ఆ బోర్డును తొలగించి రేకుల షెడ్డు నిర్మిస్తున్నారని, కబ్జాకు గురి కాకుండా చట్టరిత చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు అంబేద్కర్ సంఘం సభ్యులు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో పోతా రెడ్డి నర్సారెడ్డి,మాజీ సర్పంచ్ దేవి శంకర్, డీలర్ చిన్నోళ్ల ఈశ్వర్. కర్రోల్ల లాస్మన్న,దేవి ప్రభాకర్,కొండ గంగన్న,కె త్రినేష్, టి రాజేశ్వర్, టి నాడ్పి రాజేశ్వర్,డి శ్రవణ్ ఎస్ గంగాధర్, కె అభి,దేవి పృథ్వీరాజ్, ఎం రాజశేఖర్,ఎం కార్తీక్,ఎస్ అక్షయ్,ఎం విజయ్ చింటు అంబేద్కర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**సారంగాపూర్, జనవరి 03,ప్రజా జ్యోతి:** జామ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భారతీయ తొలి మహిళ ఉపాధ్యాయురాలు, సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు పాఠశాల ప్రిన్సిపాల్ బి సంగీత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వేశాధారణ తో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పరీక్షల్లో భయాన్ని వీడాలి ముండాలా విలాస్ సైకాలజీ నిపుణుల

**సారంగాపూర్, జనవరి 03,ప్రజా జ్యోతి:** మండలం కేంద్రం లో ప్రాథమిక పాఠశాల లో కెరీర్ గైడెన్స్ సైకాలజీ నిపుడు ముండల విలాస్ విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. పరీక్షల్లో భయాన్ని, ఒత్తిడిని జయించే ప్రాక్టికల్ టెక్నిక్స్ బోధించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు భవిష్యత్ కు మొదటి మెట్టు అని తెలిపారు. అబ్దుల్ కలాం, శ్రీనివాస రామానుజన్ లాంటి వారు వైఫల్యం నుండి విజయం పొందారని తెలిపారు.అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ పరీక్షలంటే భయం పూర్తిగా పోయిందని, అత్మవిశ్వాసం వచ్చిందని అన్నారు. ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమం లోప్రిన్సిపాల్ విజయ ఉపాధ్యాయులు,రాజేందర్, రజినిదేవీ, కవిత, సారిక ఉన్నారు.



# మహిళా విద్యకు సావిత్రిబాయి పూలే చేసిన సేవలు గొప్పవి కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 3 ,( ప్రజాజ్యోతి ):** ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలను శనివారం సాయంత్రం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ ఉన్నతి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని అన్నారు. తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. బాలికలు పాఠశాలను మానివేయకుండా ఉండేలా ఉపాధ్యాయులు పర్యవేక్షణ ఉంచాలని అన్నారు. బాల్యవివాహాలని నిర్మూలించేలా ఉపాధ్యాయులు సహకరించాలని తెలిపారు. బాలికలను చదువులో ప్రోత్సహించాలని పేర్కొన్నారు. బాలికల అక్షరాస్యతలో జిల్లాను ముందు వరుసలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమ గోడ ప్రతులను కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. టిజిఆర్ఎస్ జెసి సోఫీనగర్ విద్యార్థిని శ్రీజ తాను గీసిన కలెక్టర్ చిత్రపటాన్ని అందించారు. విద్యార్థి ప్రతిభను కలెక్టర్ మెచ్చుకున్నారు. ఇటీవల కేజీబీవీ నిర్మల్ విద్యార్థిని నక్షత్ర అంతర్జాతీయ ఆస్మిత ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక అవడంతో, విద్యార్థిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, బిసి సంఘ నాయకులు డాక్టర్ ఉప్పు కృష్ణం రాజు, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా గంగపుత్రుల ఐక్యత వేదిక మన వృత్తిని, మన ఉనికిని కాపాడుకుందాం

**నిర్మల్, జనవరి 03 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఉన్న చెరువునే నమ్ముకుని, అలలపై బతుకు ఈదుతున్న గంగపుత్రుడి బతుకు నేడు అగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ, మన తలరాతలు మారడం లేదు. పాలకుల కుట్రలను ఛేదించాలంటే మన ఐక్యతే ఏకైక మార్గం అని జిల్లా గంగపుత్రుల ఐక్యత వేదిక పిలుపునిచ్చింది. ప్రజాప్రతినిధులకు వందనం మొన్నటి పంచాయతీ ఎన్నికల సమరంలో ఏ పార్టీ అన్నది చూడకుండా మన జాతి గౌరవం కోసం స్వతంత్రంగా మరియు వివిధ పార్టీల నుండి బరిలోకి దిగి సర్పంచ్‌లుగా, వార్డు మెంబర్లుగా గెలిచిన ప్రతి గంగపుత్ర బిడ్డకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాం ఓడిన వారు ఓటమిని అంగీకరించవద్దు. అది మన గెలుపుకు పునాది మాత్రమే. మీరు చూపిన ఆ ధైర్యమే రేపటి మన జాతికి భవిష్యత్తు. పాలకులు మారుతున్నారు జీవోల వేట సాగుతోంది గత ప్రభుత్వం జీవో నంబర్ 6 తెచ్చి గంగపుత్రుల నోటికాడ



కూడును లాక్కుంటే, ఈ ప్రభుత్వం మనకు అండగా ఉండి ఒక రక్షణ చట్టం తెస్తుందని ఆశపడ్డాం కానీ ఈ ప్రభుత్వం కూడా మరో కుట్రపూరిత జీవోతో మన కులవృత్తిని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం దారుణం. గంగపుత్రుల పొట్ట కొడితే, ఆ గంగమ్మ తల్లి శాపం తగులుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.రాబోయే ఎన్నికలే మన సత్తాకు నిదర్శనం.అసలైన సత్తా రాబోయే ఎంపీటీసీ. జెడ్ పీటీసీ ఎన్నికల్లో చూపిద్దాం. మన దెబ్బ ఏంటో ప్రభుత్వానికి తెలిసేలా చేద్దాం. పార్టీ జెండాలు పక్కన పెట్టి, మన జాతి జెండాను గుండెల్లో మోద్దాం. నూతన సంవత్సర కాంక్ష లు వచ్చే ఏడాది వరకు మన బతుకుల్లో వెలుగులు నిండాలి అని ఆశిద్దాం. మన వృత్తికి చట్టబద్ధమైన రక్షణ సాధించే వరకు ఈ పోరాటం ఆగదు.

# మేజర్ గ్రామపంచాయతి ఇ చ్చోడ సర్పంచ్ జల్లె జాకును సన్మానించిన ఆదిలాబాద్ జిల్లా నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి



**ఇచ్చోడ, జనవరి 3, (ప్రజా జ్యోతి):** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చోడ సర్పంచ్‌గా గెలుపొందిన జల్లె జాకు ని నేర డిగొండ క్యాంపు కార్యాలయం లో ఏలేటి అశ్విన్ రెడ్డి సన్మా నించారు. ఈ సందర్భంగా అ శ్విన్ రెడ్డి మాట్లాడుతూ డబ్బు తో కాకుండా ప్రేమతో ప్రజల మనసులు గెలవచ్చని నిరూ పించిన జాకు కి శుభాకాంక్షలు తెలియచేస్తూ మీ నాయకత్వం లో ఇచ్చోడ ని మరింత అభి వృద్ధి పథం వైపు ముందుకు తీ సుకెళ్లాలని, మీ వెనకాల ఎల్ల వేళల తన సహాయసాకారాలు ఉంటాయని తెలియచేసారు. బోథ్ మార్కె ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆడే వ సంత్, ఇచ్చోడ మండల్ కన్వీ నర్ కల్లెం నారాయణ్ రెడ్డి, మా జీ ఎంపీటీసీ సభ్యులు ప్రవీణ్ రెడ్డి, బోరిగామ సర్పంచ్ ఆసిఫ్ ఖాన్, నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా, బోథ్ నియోజ కవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గుడాల అనీష్, సొనాల మాజీ సర్పంచ్ సో యం బాపురావు, సీనియర్ నా యకులు షఫీ అహ్మద్, రాజు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శివకుమా ర్, నరేష్ రెడ్డి, రామ్ లక్ష్మణ్ గౌడ్, ఖదీర్, వాజిద్, ఫారూఖ్ తదితరులు ఉన్నారు.



# ఖానాపూర్ పట్టణ వార్డుల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమ ఓటర్ల నమోదుచర్యలు తీసుకోవాలని కమిషనర్ కు బిఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు

**ఖానాపూర్ జనవరి 3( ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులలో అధికార కాంగ్రెస్ పార్టీ చలువతో అక్రమ ఓటర్ల నమోదు జరిగిందని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ కు ఫిర్యాదు చేశారు వార్డు హద్దులను పూర్తిగా విస్మరించి, ఇతర ప్రాంతాలకు చెందిన తప్పుడు ఓటర్లను అక్రమంగా నమోదు చేసి అక్రమార్గంలో మునిసిపల్ ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నా ఖండిస్తున్నాం అన్నారు పట్టణ అధ్యక్షులు గౌరికర్ రాజు మాట్లాడుతూ, ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లోనూ కాంగ్రెస్ పార్టీ నేతల హస్తం తో హద్దులను తుంగలో తొక్కి, బోగస్ ఓటర్లను అక్రమంగా చేర్చుతూ ఓటర్ లిస్టులను తయారు చేస్తున్నారని అన్నారు ఇది కేవలం ఎన్నికల నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడిగా అభివర్ణించారు.ఈ అంశంపై ఎన్నికల అధికారులు తక్షణమే స్పందించి, సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలీల్, తోట సుమిత్ సుమన్ సో హెబ్ నసిర్ వాహబ్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ఎస్పీ ని మర్యాద పూర్వకంగా కలిసిన బెటాలియన్ కానిస్టేబుల్స్

**నిర్మల్, జనవరి 03 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు 2013 బ్యాచ్‌కు చెందిన 7వ బెటాలియన్ తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్స్ నిర్మల్ జిల్లాకు ఏఆర్ కన్వర్షన్‌పై నియామకం పొందిన సందర్భంగా వారు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ను జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతనంగా నియామకం పొందిన కానిస్టేబుల్స్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ పోలీస్ విభాగంలో క్రమశిక్షణ, విధి నిబద్ధత, అంకితభావం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, చట్ట పరిరక్షణ, శాంతి భద్రతల నిర్వహణలో నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు.అలాగే, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, బందోబస్తు విధులు, ప్రత్యేక ఆపరేషన్లు, ప్రజా భద్రతకు సంబంధించిన విధుల్లో పూర్తి నైపుణ్యం, సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచే విధంగా ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని తెలియ జేశారు.



# రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుముఖం

**భద్రత నియమాలు పట్ల విద్యార్థులకు అవగాహన ఉండాలిఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్**



**ఇచ్చోడ, జనవరి 3, (ప్రజా జ్యోతి):** రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రభుత్వాలు పూర్తిగా తగ్గు ముఖం పడతాయని ప్రతి ఒక్కరూ భద్రత నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా విద్యార్థులు ఇప్పటినుంచే రోడ్డు భద్రత లపై నియమాలపై అవగాహన కలిగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ఇచ్చోడ మండల కేంద్రంలోని బిపిఆర్ పబ్లిక్ స్కూల్లో రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, రంగోలి, నాటికలు అను నాలుగు అంశాలలో తమ ప్రదర్శనలను ప్రదర్శించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ), డిఈవో ఎస్. రాజేశ్వర్ విశిష్ట అతిథిగా ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా ఐఏఎస్, ఆర్టిఏ సభ్యులు రాజేశ్వర్,రవాణా శాఖ అధికారులు శ్రీనివాస్, ప్రదీప్, ఎంవిఐ శ్వేత, ఏఎంవిఐ, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి ఉప్పుం తిరుపతి , ఎం ఈ ఓ బిక్కు లు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రోడ్డు భద్రత అంశాలపై నియమాల ఆవశ్యకత పై వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు, ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, ఆల్కహాలిక్ డ్రంక్ అండ్ డ్రైవింగ్ అసలు చేయకూడదని, మైనర్లు అసలే వాహనాలు నడప కూడదని తమ సందేశాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను బహుకరించారు. అనంతరం విద్యార్థులతో రహదారి (రోడ్డు) భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.

# ఆలయాల పరిరక్షణ సమితి సమావేశం



**నిర్మల్, జనవరి 03 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు ఆలయ పరిరక్షణ సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశము స్థానిక శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగింది. ఇందులో స్థానిక పురోహితులు, ఆలయ పరిరక్షణ సమితి కమిటీ సభ్యులు, దేవరకోట ఆలయ చైర్మన్, దేవరకోట ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గుణవంత్ రావు జోషి మాట్లాడుతూ ధర్మ పరిరక్షణ కొరకు దేవాలయం కేంద్ర బిందువు. అర్చక పురోహితుని ద్వారా ధర్మాన్ని గురించి నిత్యం వచ్చిన భక్తులకు తెలియ చేయాలి. గోరక్షణ జరగాలి, ప్రతి దేవాలయంలో కమిటీ సభ్యులు గోవులను పెంచాలి. స్థానిక పురోహితలకు ప్రదాన్యత ఇచ్చి ధర్మాన్ని కాపాడవలసిన బాధ్యత మన అందరిమీద ఉన్నదని కోరుచున్నాను. కమిటీ మెంబర్లు చెప్పినట్టు ప్రతి దేవాలయంలో ఘోరక్షణ కూడా కావాలి కాబట్టి కమిటీ మెంబర్లు కొంచెం చొరవ తీసుకొని ప్రతి దేవాలయంలో గోవులను రక్షిస్తూ, గోపూజ, దేవత పూజలు చేస్తున్నట్లయితే అందరికీ కూడా బాగుంటుంది ఇది లోక కళ్యాణం కాబట్టి అందరం మంచిగా సుఖ సంతోషాలతో ఉంటాం. గో సంరక్షణ తప్పనిసరిగా కావాలి. ఈ విధంగా పురోహితులకు అందరి సహకారం అందిస్తూ స్థానికులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ స్థానికులని దేవాలయంలో నియమిస్తూ వారికి సహకారం అందించాలని కోరుతున్నాను. ప్రత్యేకంగా కేవలం ధర్మసందేహాల కొరకే స్థానిక పురోహితులను సంప్రదిస్తున్నారు కానీ నిత్య కార్యక్రమాలకు ఎవరు రావడం లేదు, వారిని సంప్రదించడం లేదు వేరే ప్రాంతం వారితో చేయించుకోవడం జరుగుతుంది. ఇది కొంచెం ఆలోచించదగినటువంటి విషయంగా భావిస్తున్నాను.ఊర్లో పేరుకే బ్రాహ్మణ సంఘం ఉన్నది. ఊర్లో ఏం జరుగుతుందో అనేది ఏం తెలియటం లేదు కాబట్టి ఏదైనా అనివార్య పరిస్థితులు వచ్చినట్లయితే స్థానిక పూజారిని సంప్రదిస్తారు పూజల కొరకు ఇతర బ్రాహ్మణుల దగ్గరికి వెళ్ళటం చాలా బాధాకరం.సందేహాల నివృత్తి కొరకు మేము ఉన్నామా అనే ఆలోచన వస్తోంది. దానికి అందరూ సహకరిస్తూ స్థానికులు, స్థానికేతరులు అందరి సహకారంతోనే ధర్మ పరిరక్షణ జరుగుతుంది. బ్రాహ్మణులను, అర్చకులని సహాయ సహకారాలు అందిస్తూ అలాగే ఆలయాల రక్షణకై హిందూ బంధువులు ఒకేతాటిపై వచ్చి హిందు సాంప్రదాయం కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గుణవంత్ రావు జోషి, నిర్మల్ బ్రాహ్మణ యూత్ కార్యదర్శి సిర్గ రాఘవేంద్ర శర్మ, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ ఆమెడ శ్రీనివాస్ , బిజెపి పార్టీ నాయకులు మెడిసెమ్మ.రాజు, స్థానిక పురోహితులు, ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు,దేవరకోట ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

**-నేటి బాలికలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి**

**-ప్రతి ఒక్క బాలిక చదువుల తల్లి కావాలి**

**-ప్రధానోపాధ్యాయులు బిక్క గంగయ్య**

**బోథ్, జనవరి 3 (ప్రజా జ్యోతి):** భారతదేశ తొలి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బోథ్ మండలంలో జీడిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం గంగయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క బాలిక చదువుల తల్లిగా కావాలని పేర్కొన్నారు. ముఖ్యంగా సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిక్క గంగయ్య ప్రధానోపాధ్యాయులు మడావి పార్వతి ఏ ఏ పి సి చైర్మన్ గ్రామస్తులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది





## డ్రాయింగ్ టైలరింగ్ పరీక్షల హాల్ టికెట్లు సిద్ధం

**నిర్మల్, జనవరి 03 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో ఈనెల 10 నుండి 13 వరకు నిర్వహించబడుతున్న డ్రాయింగ్ ,టైలరింగ్ లోయర్ హయ్యర్ టెక్నికల్ సర్టిఫికెట్ పరీక్షల హాల్ టికెట్లు వెబ్సైట్లో సిద్ధంగా కలవని జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న తెలిపారు. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వెబ్సైట్ నుండి హాల్ టికెట్ను డౌన్లోడ్ చేసుకొని ఈ పరీక్షలకు హాజరు కావచ్చు అని సూచించారు. ఈ పరీక్షలు నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జుమ్మెరాత్ పేట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సోమవార్ పేట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల కస్బా యందు ఉదయము మరియు పగలు నిర్వహించబడతాయని వెల్లడించారు

# గణితంలో దిట్ట జరీషా మెహ్విన్

## గణిత మేధావిని అభినందించిన జిల్లా ఎస్పీ



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 3, (ప్రజా జ్యోతి):** డిసెంబర్ 19, 20 తారీకులలో ఆదిలాబాద్ జిల్లా లో జరిగిన విద్యార్థినీ, విద్యార్థుల విజ్ఞాన మేల ప్రదర్శనలో ఆదిలాబాద్ పోలీసు ముఖ్య కార్యాలయం లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ ఎండి మజీద్ అహ్మద్ కు మార్తె జరిషా మెహ్విన్ గణిత శాస్త్రం లో పార డాక్సెస్ అనే విషయంలో మొదటి బహుమతిని సాధించింది. ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ విద్యార్థిని ఆహ్వానించి పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆశీర్వదించారు. పోలీసు కుటుంబం పిల్లలు ఉన్నత స్థానాలకు ఎదగాలని, ఉన్నత చదువులను అభ్యసించాలని జిల్లా ఎస్పీ నిరంతరం సిబ్బందికి తెలియజేస్తూ ఉంటారని, అందులో భాగంగానే ఈ విద్యార్థి ఈనెల ఏడవ తారీఖు నుండి 9వ తారీఖు వరకు కామారెడ్డి లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయి బహుమతులను సాధించాలని ఆశీర్వదించారు. స్థానిక ప్రైవేట్ పాఠశాల లో ఎనిమిదవ తరగతి అభ్యసిస్తున్న ఈ విద్యార్థిని చక్కటి ప్రదర్శనను ప్రదర్శించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

